Cell: 9440352036 మా ప్రతి అక్షరం - ప్రజల కోసం

# చిత్తూరు ఎక్స్‌ప్రెస్

APTEL/2024/86143 జాతీయ తెలుగు దినపత్రిక

WANTED
స్టాఫ్ రిపోర్టర్లు కావలెను
చిత్తూరు ఎక్స్‌ప్రెస్ దినపత్రికలో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని అన్ని మండల కేంద్రాలలో రిపోర్టర్లు, జిల్లా కేంద్రాలలో స్టాఫ్ రిపోర్టర్లు కావలెను
ఆయా జిల్లాల్లోని రాజకీయాలు, ఇతర అంశాలపై లోతైన విశ్లేషణలు రాయగల సామర్థ్యం ఉండాలి. అనుభవం,అర్హతను బట్టి ప్రాధాన్యత ఇవ్వబడును
సంప్రదించండి సెల్ : 9440815774

Associate Editor: K L KRISHNAM RAJU | Volume: 6 | Issue : 102 | Friday 21.03.2025 | Price : Rs.3/- | Pages : 4
అసోసియేట్ ఎడిటర్ కే ఎల్ కృష్ణంరాజు | సంపుటి : 6 | సంచిక : 102 | శుక్రవారం 21. 03. 2025 | వెల : రూ.3/- | పేజీలు 4

### ఎన్డీఏ కూటమి వర్గీకరణకు...

# కట్టుబడి ఉంటుంది



**ఎస్సీ వర్గీకరణపై మాట నిలబెట్టుకుంటున్నాం : అసెంబ్లీలో సీఎం చంద్రబాబు ప్రకటన**
**ఎస్సీ వర్గీకరణ అమలుకు ఏపీ ప్రభుత్వం ముందడుగు - నేడు ఏపీ అసెంబ్లీలో చర్చ**
**కీలక ప్రసంగం చేసిన సీఎం చంద్రబాబు**

అమరావతి, **చిత్తూరు ఎక్స్‌ప్రెస్ :** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణను అమలు చేసే దిశగా సామాజిక న్యాయం కోసం తమ నిబద్ధతను నిరూపించుకుందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అసెంబ్లీలో పేర్కొన్నారు. అంబేద్కర్, జగజ్జీవన్ రామ్, మహాత్మ జ్యోతిబా పూలే, ఎన్టీఆర్ ఎస్సీ వర్గీకరణ అమలుకు ఏపీ ప్రభుత్వం ముందడుగు నేడు ఏపీ అసెంబ్లీలో చర్చ కీలక ప్రసంగం చేసిన సీఎం చంద్రబాబు మారావు వంటి మహనీయులను స్మరించుకుంటూ ఎస్సీ వర్గీకరణను ముందుకు తీసుకువెళు తున్నామని, ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటున్నామని ప్రకటించారు. ఎస్సీ వర్గీకరణ ప్రతిపాదనపై ఏపీ అసెంబ్లీలో చర్చ సందర్భంగా సీఎం చంద్రబాబు ప్రసంగించారు. జనసేన అధినేత పవన్ కళ్యాణ్ సైతం ఎస్సీ వర్గీకరణ ఆవశ్యకతను స్పష్టం చేశారని, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సామాజిక న్యాయంలో భాగంగా ఎస్సీలకు వర్గీకరణ చేయాల్సిన అవసరం ఉందని నొక్కి చెప్పారని చంద్రబాబు వెల్లడించారు చరిత్రలో కొన్ని కులాలు ఆర్థికంగా, రాజకీయంగా, సామాజికంగా వెనుకబడి ఉండటానికి గల కారణాలను విశ్లేషించిన అనంతరం, స్వాతంత్ర్యం వచ్చి 70 ఏళ్లు దాటినా అసమానతలు ఇంకా కొనసాగుతున్నాయన్న విషయం స్పష్టమవుతోందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వాలు ఏవైనా కులాలు వెనుకబడిన వర్గాలుగా అనిపిస్తే వర్గీకరణ చేయొచ్చని సుప్రీంకోర్టు గతంలో తీర్పునిచ్చిందని చంద్రబాబు ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఎన్నికల సమయంలో ఎన్డీఏ కూటమి వర్గీకరణకు కట్టుబడి ఉంటుందని ఇచ్చిన హామీని నిలబెట్టుకున్నామని ఆయన స్పష్టం చేశారు. బుడగ జంగాల సమస్యను పరిష్కరించడానికి ఒక తీర్మానం చేసి కేంద్రానికి పంపి, కేంద్రం ఆమోదం తెలిపిన తర్వాత వారిని ఎస్సీ జాబితాలో చేర్చేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని హామీ ఇచ్చారు. జిల్లా వారీగా కేటగరైజేషన్ తీసుకురావడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, 2026లో జరగబోయే జనాభా లెక్కల సేకరణ తర్వాత ఈ ప్రక్రియను పూర్తి చేస్తామని పేర్కొన్నారు. అన్ని పార్టీలు సామాజిక న్యాయానికి కట్టుబడి ఉన్నాయని పేర్కొన్నారు. మంద కృష్ణ మాదిగ ఉద్యమం సమయంలో మాదిగల సమస్యలను గుర్తించి, జస్టిస్ రామచంద్ర రావు కమిషన్ వేసి, వారి సిఫార్సుల మేరకు నాలుగు కేటగిరీలుగా వర్గీకరించామని చంద్రబాబు నాయుడు తెలిపారు. దీనికి సంబంధించిన ఆర్డినెన్స్ జారీ చేసి, చట్టం కూడా తీసుకువచ్చామని గుర్తు చేశారు. జస్టిస్ ఉషా మెహ్రా కమిషన్ కూడా వర్గీకరణ అవసరమని

మిగతా 2 లో

### జగన్ ఆంధ్రా...

## సద్దాం హుస్సేన్

### : నారా లోకేష్



అమరావతి, **చిత్తూరు ఎక్స్‌ప్రెస్ :** వైసీసీ నేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి తనను తాను ఏపీ సద్దాం హుస్సేన్ గా ఊహించుకున్నారు.. 30 ఏళ్ల పాటు పదవిలో కొనసాగుతానని కలలు కన్నారంటూ టీడీపీ నాయకుడు, మంత్రి నారా లోకేష్ ఎద్దేవా చేశారు. రుషికొండలో నిర్మించిన విలాసవంతమైన ప్యాలెస్ పై స్పందిస్తూ.. పైవిధంగా వ్యాఖ్యానించారు. రుషికొండ ప్యాలస్ గురించి నారా లోకేష్ మాట్లాడుతూ.. 'తొలుత ఇది ఏపీ ప్రభుత్వ పర్యాటక శాఖ ప్రాజెక్ట్.. తర్వాత అది శిశ్ మహల్ గా

మిగతా 2 లో

### సహకారం...

## కొనసాగిస్తాం..

**ఏపీ ప్రభుత్వంతో చేసుకున్న ఒప్పందాలపై బిల్ గేట్స్..**



అమరావతి, **చిత్తూరు ఎక్స్‌ప్రెస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వంతో కుదుర్చుకున్న ఒప్పందాలపై సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా అపర కుబేరుడు బిల్ గేట్స్ స్పందించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ను కలవడం, అవగాహనా ఒప్పందం కుదుర్చుకోవడం సంతోషంగా ఉందని బిల్ గేట్స్ చెప్పారు. బిల్ అండ్ మిలిందా గేట్స్ ఫౌండేషన్ ఇండియా , ఏపీ ప్రభుత్వం మధ్య ఒప్పందం జరిగిందని.. వైద్యం, విద్య, వ్యవసాయ రంగాల్లో ఎంఓయూ చేసుకున్నట్లు వెల్లడించారు. ఆంధ్రప్రదేశ్‌కు తమ సహకారం ఎప్పుడూ కొనసాగిస్తామని గేట్స్ పేర్కొన్నారు. ఈ మేరకు ఒప్పందాల సమయంలో జరిగిన మీటింగ్‌పై చంద్రబాబు చేసిన ట్వీట్‌ను

మిగతా 2 లో

### దొంగల్లా వచ్చి...

# వెళ్తున్నారు

**ఏపీ శాసన సభ్యులపై స్పీకర్ షాకింగ్ కామెంట్స్..**
**రిజిస్టర్ లో సంతకం పెట్టి వెళ్లిపోతున్నారని తీవ్ర ఆగ్రహం**
**ప్రజలు ఎన్నుకున్న ప్రతినిధులు ఇలా చేయడమేంటని ఫైర్**
**గవర్నర్ ప్రసంగం ముగిసిన తర్వాత వైసీపీ ఎమ్మెల్యేలు ఏడుగురు గాయబ్**




అమరావతి, **చిత్తూరు ఎక్స్‌ప్రెస్ :** ఆంధ్రప్రదేశ్ శాసన సభ సమావేశాల సందర్భంగా స్పీకర్ అయ్యన్న పాత్రుడు షాకింగ్ కామెంట్స్ చేశారు. కొంతమంది ఎమ్మెల్యేలు సభకు దొంగల్లా వచ్చి వెళ్లిపోతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇది మంచి పద్ధతి కాదని వ్యాఖ్యానించారు. అటెండెన్స్

మిగతా 2 లో

### తెలంగాణ ఉద్యమంలో నిరుద్యోగుల పాత్ర...

# మరువలేనిది

**ముఖ్యమంత్రి పదవి కంటే జెడ్పీటీసీగా గెలిచినప్పుడే ఆనందం కలిగింది: రేవంత్ రెడ్డి**
**మొదటిసారి వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్న ముఖ్యమంత్రి**
**నిరుద్యోగులను నిర్లక్ష్యం చేయడం వల్లే బీఆర్ఎస్ ఓడిపోయిందని వ్యాఖ్య**



అమరావతి, **చిత్తూరు ఎక్స్‌ప్రెస్ :** ముఖ్యమంత్రి పదవిని చేపట్టడం కంటే జెడ్పీటీసీగా గెలిచిన ప్పుడే తనకు ఎక్కువ ఆనందం కలిగిందని తెలంగాణ ముఖ్య

మిగతా 2 లో

### ఎస్సీ వర్గీకరణ కోసం చంద్రబాబు, మంద కృష్ణ...

# ఎంతో కృషి చేశారు



అమరావతి, **చిత్తూరు ఎక్స్‌ప్రెస్ :** ఏపీ అసెంబ్లీ సమావేశా ల్లో ఇవాళ ఎస్సీ వర్గీకరణ బిల్లుపై చర్చ జరిగింది. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ మాట్లాడారు. ఎస్సీ వర్గీకరణ ఇవాళ ఈ స్థాయి వరకు వచ్చిందంటే అందుకు ఇద్దరు వ్యక్తులు కారణమని... వారు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ అని కొనియాడారు. మంద కృష్ణ మాదిగ ప్రారంభించిన ఉద్యమాన్ని చంద్రబాబు ముందుకు తీసుకెళ్లారని వివరించారు. గతంలో ఎస్సీ వర్గీకరణపై చాలా చర్చలు జరిగాయని, గుర్తింపు లేని కులాలపైనా విస్తృతంగా చర్చలు జరిగాయని వెల్లడించారు. తాను కూడా ఈ విషయంలో ఎంతో ఆసక్తి చూపించానని, ఉన్నతంగా ఆలోచించే దళిత మేధా

మిగతా 2 లో

### రేవంత్ రెడ్డి పాపమే రైతన్నకు...

# శాపంలా మారింది



సూర్యాపేట, **చిత్తూరు ఎక్స్‌ప్రెస్ :** ఇవాళ తెలంగాణ వ్యాప్తంగా పంటలు ఎండుతున్నాయి అంటే కాలం తెచ్చిన కరువు కాదు కాంగ్రెస్ తెచ్చిన కరువే కారణమని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ధ్వజమెత్తారు. రేవంత్ రెడ్డి పాపమే రైతన్నకు శాపంలా మారిందని పేర్కొన్నారు. సూర్యాపేటలో ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ మీటింగ్‌లో కేటీఆర్ పాల్గొని ప్రసంగించారు. రైతులకు రావాల్సిన

మిగతా 2 లో

# సంపాదకీయం

## బెట్టింగ్ మాఫియాలకు చెక్....

ఒకర్ని చూసి మరొకరు. ఈజీ మనీ. ప్రమోషన్ చేసేద్దాం, పైసలు పట్టేద్దాం. ఇదీ గత కొన్నాళ్లుగా సోషల్ మీడియాలో ఇన్ ఫ్లూయెన్సర్లు వ్యవహరిస్తున్న తీరు. తెలుగు రాష్ట్రాల్లో బెట్టింగ్ పుట్ట పగలడంతో చాలా మంది ఫోన్లు స్విచాఫ్ చేసుకుని అజ్ఞాతంలోకి వెళ్లిపోయారు. ఇంకొందరైతే.. తమకు తెలియకుండా చేశాం.. క్షమించాలంటూ వీడియోలు రిలీజ్ చేస్తున్నారు. ఇంకొందరు బెట్టింగ్ యాప్ ప్రమోషన్లు చేసినా చేయలేదని ఇంకా బుకాయించే పరిస్థితిలో ఉన్నారు.తెలిసి చేసినా తెలియక చేసినా తప్పు తప్పే. కొందరు సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్లు ఫేక్ ప్రమోషన్ చేసిన వారున్నారు. సక్సెస్ స్టోరీలంటూ కబుర్లు చెప్పిన వాళ్లున్నారు. లింకులు ఇచ్చి జాయిన్ అవ్వాలంటారు. ఫేక్ ప్రామిస్ లు కూడా చేస్తుంటారు. డబ్బులు గ్యారెంటీ నాది పూచీ అంటారు. సో ఇవన్నీ బెట్టింగ్ రొంపిలోకి దింపడమే. కేవలం మాటతో చెప్పకుండా అన్నీ ఫేక్ ప్రచారాలతో జనం నిండా మునిగేలా చేసిన వారెందరో. ఇప్పుడు వారందరి భరతం పట్టేందుకు పోలీసులు సిద్ధమవుతున్నారు. మోసపోయిన వారు, సామాజిక కార్యకర్తలు చాలా మంది కంప్లైంట్లు కూడా చేస్తున్నారు.బెట్టింగ్ యాప్స్ ప్రమోట్ చేస్తున్న సోషల్ ఇన్ ఫ్లూయెన్సర్లది ఒక తప్పైతే.. ఈ గేమింగ్ ను నడిపిస్తున్న వారిది మరో ఇష్యూ. ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్‌లపై తెలంగాణలో బ్యాన్ ఉన్నప్పటికీ ఆయా వెబ్‌సైట్ల వినియోగానికి ఇక్కడి ప్రజలను ఎలా అనుమతిస్తున్నారంటూ సంబంధిత వెబ్‌సైట్ల నిర్వాహకులు, ఇంటర్నెట్ ప్రొవైడర్లను తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో ఇటీవలే నిలదీసింది. పలు బెట్టింగ్, గేమింగ్ కంపెనీలకు నోటీసులు జారీ చేసింది. తెలంగాణలో నమోదైన ఫోన్ నెంబర్, ఆధార్ కార్డు, లోకల్ బ్యాంకు ఖాతా ఉన్న వ్యక్తులకు నిషేధిత గేమింగ్ సైట్లలో లాగిన్ అయ్యేందుకు అవకాశం ఎందుకిస్తున్నారని ప్రశ్నలు సంధించారుఇదీ గత కొన్ని రోజులుగా అందరినీ పోలీసులు అలర్ట్ చేస్తూ ఇస్తున్న మెసేజ్. ఎందుకంటే తెలుగు రాష్ట్రాల్లో సిచ్యువేషన్ చేయిజారిపోయింది. బెట్టింగ్ యాప్ లతో పరిచయం లేకపోయినా తాము ఇన్ స్టాగ్రామ్, యూట్యూబ్, ఫేస్ బుక్ వంటి సోషల్ మీడియా ప్లాట్ ఫాంలలో ఫాలో అయ్యే వారు చెప్పుడు మాటలు విని జేబులు, ఇల్లు గుల్ల చేసుకుంటున్నారు. కొందరైతే అప్పుల పాలై వాటిని కట్టలేక ప్రాణాలు తీసుకున్నారు. ఇంకొందరైతే అప్పుల ఊబి నుంచి బయటపడలేకపోతున్నారు.సక్సెస్‌కు, సంపాదనకు షార్ట్ కట్స్ అంటూ ఏవీ లేవు. షార్ట్ కట్స్ లో వెళ్తే చివరకు మిగిలేది కష్టాలు, నష్టాలే. డ్రగ్స్, బెట్టింగ్స్ ఒకదానికొకటి ఇంటర్ లింక్. ఎలా ఉందో చూద్దాం అని ఒక్కసారి ముట్టుకుంటే వదిలి పెట్టవు. వ్యసనంగా మారుతాయి. చివరికి బానిసలుగా చేసుకుంటున్నాయి. ఫైనల్ గా నిండా ముంచేస్తాయి. జీవితాన్ని ఆగం చేస్తాయి. చక్కగా సంపాదించుకునే వారు కూడా చిన్న గేమ్ చిటికెలో ఆడేద్దాం, లక్షలు కోట్లు కొల్లగొడుదాం అనుకుంటున్నారు. చివరికి అన్నీ కోల్పోతున్నారు. ఆ భ్రమల నుంచి బయటపడేసరికి ఏమీ లేకుండా చేసుకుంటున్నారు. ఇదీ తెలుగు రాష్ట్రాల్లో బెట్టింగ్ మాయలో పడిన వారి దుస్థితి.సో ఇప్పుడు అసలు మ్యాటర్ ఏంటంటే నిషేధిత బెట్టింగ్ యాప్స్ ను ప్రమోట్ చేసిన వారి భరతం పడుతున్నారు పోలీసులు. సబ్ స్క్రైబర్లు ఎక్కువగా ఉంటే చాలు.. ఒకరిని చూసి మరొకరు బెట్టింగ్ యాప్స్ ప్రమోట్ చేస్తూ ఎవరు ఎటు మునిగితే మాకేంటి అనుకుంటూ వీడియోలు చేశారు. ఏపీ, తెలంగాణలో బెట్టింగ్ యాప్స్ పై బ్యాన్ ఉంది. కానీ తమ ఫాలోవర్లను తెలివిగా ట్రాప్ చేసి టెలిగ్రామ్ గ్రూప్ లో చేరాలని చెప్పి.. అక్కడ నిషేధిత లింకులు వేస్తూ ఇన్ స్టాల్ చేసి ఆడిస్తూ.. డబ్బులు లేకపోతే మొదటగా ప్రమోషన్ గా కొంత ఇప్పిస్తూ రొంపిలోకి దింపి నిలువుదోపిడీ జరిగిపోయేలా చేస్తున్నారు. ఏదో ఒక రోజు పాపం పండుతుంది కదా.. ఇప్పుడు తెలుగు నాట బెట్టింగ్ యాప్స్ ఇష్యూ హాట్ డిబేట్ గా మారింది.లేటెస్ట్ గా 11 మంది యూట్యూబర్లు, సోషల్ మీడియా ఇన్ ఫ్లూయెన్సర్లపై క్రిమినల్ కేసులు నమోదయ్యాయి. అందరి సోషల్ మీడియా అకౌంట్లు చెకింగ్ నడుస్తోంది. డిలీట్ చేసినా సరే యూట్యూబ్, గూగుల్, ఫేస్ బుక్ కంపెనీలతో మాట్లాడి వాటిని రిట్రైవ్ చేయిస్తారు. ఆధారాలన్నీ సేకరించి చర్యలకు రెడీ అవుతున్నారు పోలీసులు. ఇమ్రాన్ ఖాన్ అనే యూట్యూబర్ ఎథిక్స్ లేని చెత్త వీడియోలు చేస్తున్నాడని పోలీసులు అంటున్నారు. సోషల్ మీడియా ఇన్ ఫ్లూయెన్సర్ల ముసుగులో ఏది చేస్తామన్నా కుదరదు అంటున్నారు. ప్రెజెంట్ కొందరు ఫోన్లు స్విఛాఫ్ చేసుకుని పరారయ్యారు. ఇంకొందరు అండర్ గ్రౌండ్ కు వెళ్లిపోయారు. కానీ ఎప్పటికైనా బయటకు రావాల్సిందే కదా. మొన్నటిదాకా లోన్ యాప్ లు, వేధింపులు, ఆత్మహత్యలు. ఇప్పుడు బెట్టింగ్ యాప్ ల గొడవ. చిన్నా చితకా ఇన్ ఫ్లూయెన్సర్లే ఈ బెట్టింగ్ యాప్స్ ప్రమోట్ చేస్తున్నారని అనుకున్నారంతా. కానీ డీప్ గా వెళ్తే డీల్స్ అన్నీ డీకోడ్ అవుతున్నాయి. హీరోయిన్లు, సెలబ్రిటీలు, యూట్యూబ్ స్టార్లు ఒక్కరేమిటి చాలా మందికి బెట్టింగ్ మాఫియా లింకులు తెరపైకి వస్తున్నాయి. అంతా ఇల్లీగల్. అయినా సరే డబ్బులకు కక్కుర్తి పడి.. భయం లేకుండా ప్రమోట్ చేసేశారు. కానీ ఇప్పుడు అందరి మ్యాటర్ బయటికొస్తోంది. ఇల్లీగల్ బెట్టింగ్ యాప్స్ కామన పబ్లిక్ కు అందుబాటులో ఉండవు. వాటి పేర్లు కూడా చాలామందికి తెలియవు. ఎక్కడుంటాయి, ఎలా డౌన్‌లోడ్ చేసుకోవాలన్నవి పబ్లిక్ డొమైన్ లో ఉండవు. జీజూని ఫైల్స్ రూపంలో, సైబర్ సెక్యూరిటీకి దొరక్కుండా ఫోన్లలోకి చొరబడేలా డీల్ చేస్తుంటారు. ఇవన్నీ ఇల్లీగల్ వ్యవహారాలను అరటిపండు ఒలిచినట్టు చెప్పేది ఈ ఘనత వహించిన సోషల్ మీడియా స్టార్లు, సెలబ్రిటీలే. కొందరు యూట్యూబ్ లో వెబ్ సిరీస్ లు రిలీజ్ చేసే వారు కూడా వీడియోకు ముందు ఇలాంటిదే పిచ్చి యాప్ ను పరిచయం చేసి రొంపిలోకి దింపుతుంటారు.గతంలో దగ్గుబాటి రానా ? ప్రకాష్ రాజ్ కలిసి ఆన్ లైన్ రమ్మీ యాడ్ లో నటించారు. ఈ యాడ్ ద్వారా ఈ ఇద్దరూ గ్యాంబ్లింగ్ ను ప్రోత్సహిస్తున్నారని కోయంబత్తూర్ కు చెందిన ఓ సామాజిక కార్యకర్త కేసు వేశాడు. అంతే కాదు అప్పట్లో ఈ ఇద్దరి తీరుపై సోషల్ మీడియాలో పెద్ద ఎత్తున విమర్శలు కూడా వచ్చాయి. ఇప్పుడు లేటెస్ట్ ఎపిసోడ్ తో మరోసారి విమర్శలు పెరుగుతున్నాయివీళ్లే కాదు గతంలో మంచు లక్ష్మి, హీరోయిన్ నిధి అగర్వాల్ ప్రమోట్ చేసిన బెట్టింగ్ యాప్స్ ఇష్యూస్ తెరపైకి వస్తున్నాయి. వారందరిపైనా చర్యలు తీసుకోవాల్సిందే అని నెటిజన్లు డిమాండ్ చేస్తున్నారు. పోలీసులు కేసు నమోదు చేసిన వారిలో యాంకర్ శ్యామల కూడా ఉండడంతో ఆమెను అధికార ప్రతినిధి పోస్ట్ నుంచి వైసీపీ సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు జనసేన నేత కిరణ్ రాయల్.ఆలిండియా గేమింగ్ ఫెడరేషన్, ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఫాంటసీ స్పోర్ట్స్, పలు గేమింగ్ కంపెనీల సీఈఓలు, ఇంటర్నెట్ సర్వీసు ప్రోవైడర్లు, టెలికాం సర్వీసు ప్రొవైడర్లు, డిపార్ట్‌మెంట్ ఆఫ్ టెలికాం ప్రతినిధులతో ఇటీవలే మీటింగ్ కూడా పెట్టి స్ట్రిక్ట్ గా చెప్పేశారు. ఆన్‌లైన్ గేమింగ్, బెట్టింగ్‌కు బానిసలై పలువురు ఆత్మహత్య చేసుకున్న విషయాన్ని ప్రస్తావించారు. గేమింగ్ సంస్థలు జియో ఫెన్సింగ్ పాటించకపోవడాన్ని తీవ్రంగా తప్పుపట్టారు. నిషేధిత గేమింగ్ యాప్‌ల్లో బెట్టింగ్‌లకు పాల్పడుతున్న వారిపై 1930కు ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలని తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో పిలుపునిచ్చింది.


# రేవంత్ రెడ్డి పాపమే రైతన్నకు...

37 వేల కోట్ల రూపాయలు ఢిల్లీలో రాహుల్ గాంధీ ప్రియాంక గాంధీ ఖర్గే ఖాతాల్లో టింగు టింగు మనీ పడుతున్నాయి. కేసీఆర్ కాంగ్రెస్ సన్నాసులను నమ్మితే రైతుబంధుకి రామ్ రామ్ అయితదని ముందే చెప్పిండు. అదే ఇవాళ జరిగింది. నీళ్ల మంత్రి నల్లగొండలోనే ఉన్నా చుక్కనీరు తేలేకపోతున్నారు. ఎస్ఎల్బీసీ ప్రమాదం జరిగితే ఒక మంత్రి పోయి చాపల కూర చేపించుకొని తిన్నాడు అని కేటీఆర్ విమర్శించారు. అధికారం మాత్రమే పోయింది ప్రజల్లో అభిమానం మాత్రం అలాగే ఉంది. చీకటిని చూస్తేనే వెలుగు విలువ తెలుస్తుంది గాడిదని చూస్తేనే గుర్రం విలువ తెలుస్తుంది. అట్లనే కాంగ్రెస్ కంచర గాడిదలను చూసిన తర్వాతనే ప్రజలకు కేసీఆర్ గొప్పతనం తెలిసి వచ్చింది. కేసీఆర్ ఉన్నప్పుడు వచ్చిన నీళ్లు కాంగ్రెస్ ఉన్నప్పుడు ఎందుకు రావడం లేదని అడిగితే ఏ ఒక్క కాంగ్రెస్ నేత సమాధానం చెప్పడం లేదు. కేసీఆర్ కట్టిన కాళేశ్వరం నుంచి నీళ్ళు రాకపోతే మరిప్పుడు కాంగ్రెస్ కట్టిన ఎస్సారెస్పీ నుంచి నీళ్లు ఎందుకు రావడం లేదు. కేసీఆర్ మీద ఉన్న గుడ్డి ద్వేషంతో మేడిగడ్డ చిన్న పర్రెను రిపేరు చేయించకుండా గోదావరి నీళ్లను ఆంధ్రకు వదిలేస్తున్నారు. కృష్ణానదిలో 36 శాతం నీళ్లను కేసీఆర్ ప్రభుత్వం వాడుకుంది. కానీ ఈ కాంగ్రెస్ సన్నాసుల ప్రభుత్వం 24 శాతం నీళ్లను కూడా వాడుకోలేదు. నీళ్లు వాడుకునే తెలివి లేదు. నీటిని పొదుపు చేసుకునే తెలివి లేదు. చెరువులనునింపే తెలివి లేదు. భూగర్భ జలాలను పెంచే తెలివి లేదు అని కేటీఆర్ మండిపడ్డారు. కాంగ్రెస్ వైఫల్యాలను బిజెపి ప్రశ్నించదు. బడే భాయ్ మోడీ చోటే బాయ్ రేవంత్ మధ్య ఆ అండర్‌స్టాండింగ్ ఉంది. తెలంగాణకు గొంతుగా బిఆర్ఎస్ ఉండొద్దని కాంగ్రెస్ బీజేపీల ఉమ్మడి లక్ష్యం. కేసీఆర్ తెలంగాణ పక్షం కాంగ్రెస్ బిజెపి ఢిల్లీ పక్షం. రేవంత్ రెడ్డి అవినీతిని ఆధారాలతో సహా కేంద్ర ప్రభుత్వానికి సమర్పించిన ఇప్పటివరకు ఎలాంటి చర్య తీసుకోవడం లేదు. ఒక్కొక్క గ్రామం నుంచి బండ్లు కట్టుకుని వరంగల్ సభకు సూర్యాపేట, ఉమ్మడి నల్గొండ జిల్లా నుంచి ప్రజలు తరలి రావాలి. కాంగ్రెస్, బిజెపి గుండెల్లో రైళ్లు పరిగెత్తించాల్సిన సందర్భం ఏప్రిల్ 27.. రొక్కసారి గులాబీ సైన్యం కదం తొక్కాలి అని కేటీఆర్ పిలుపునిచ్చారు.

**ఆ కోణం నుంచి చూస్తే మీరొక ఛాంపియన్ : చిరంజీవిపై చంద్రబాబు ప్రశంసల జల్లు**

యూకే పార్లమెంటులో అక్కడి ఎంపీల సమక్షంలో టాలీవుడ్ మెగాస్టార్ చిరంజీవికి ఘన సన్మానం జరగడం తెలిసిందే. బ్రిడ్జ్ ఇండియా సంస్థ చిరంజీవిని బ్రిటన్ చట్టసభ వేదికగా లైఫ్ టైమ్ అచీవ్ మెంట్ అవార్డుతో గౌరవించింది. ఈ పురస్కారం నేపథ్యంలో చిరంజీవిపై అభినందనల వర్షం కురుస్తోంది. తాజాగా, ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు కూడా స్పందించారు. చిరంజీవి గారూ... హార్టీ కంగ్రాచ్యులేషన్స్ అంటూ ట్వీట్ చేశారు. "సాంస్కృతిక నాయకత్వం, ప్రజాసేవలో అత్యుత్తమ కృషికి బ్రిటన్ లో మీకు జీవితకాల సాఫల్య పురస్కారం లభించడం అభినందనీయం. మానవతా దృక్పథ కోణం నుంచి చూస్తే మీరొక ఛాంపియన్. మీరు ఎన్నో జీవితాలను ప్రభావితం చేయడమే కాదు, ఎందరికో స్ఫూర్తిగా నిలిచారు" అంటూ చంద్రబాబు కొనియాడారు.

# కాంగ్రెస్ వర్సెస్ బీఆర్ఎస్




కరీంనగర్, **చిత్తూరు ఎక్స్‌ప్రెస్ :** మానకొండూర్ నియోజకవర్గంలో అధికార విపక్ష పార్టీలు కాంగ్రెస్– బీఆర్ఎస్ శ్రేణులు రోడ్డెక్కారు. సిట్టింగ్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ అవినీతికి పాల్పడుతున్నాడని మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ ఆరోపించడంతో, ఆరోపణలు నిరూపించాలని కాంగ్రెస్ నేతలు బహిరంగ చర్చకు సవాల్ విసిరారు. బెజ్జంకి అంబేద్కర్ విగ్రహం సాక్షిగా చర్చకు రావాలని డిమాండ్ చేశారు.ఎమ్మెల్యే అనుచరులతో పాటు కాంగ్రెస్ నాయకులు ఆరు మండలాల నుంచి బెజ్జంకి కి బయలుదేరగా పోలీసులు అడ్డుకున్నారు. కొందరు బెజ్జంకి అంబేద్కర్ విగ్రహం వద్దకు చేరుకొని రసమయి రావాలని డిమాండ్ చేశారు.కాంగ్రెస్– బీఆర్ఎస్ హంగామాతో పోలీసులకు ముచ్చెమటలు పట్టించారు. కొందరు రసమయి ఫామ్ హౌస్ వైపు దూసుకెళ్లడంతో పోలీసులు అడ్డుకుని అరెస్టు చేశారు. ఓవైపు కాంగ్రెస్ కార్యకర్తలు మరోవైపు బిఆర్ఎస్ శ్రేణులు పరస్పర ఆరోపణలు విమర్శలతో ఆందోళన దిగడంతో ఉద్రిక్తతకు దారి తీసింది. పోలీసులు భారీగా మోహరించి ఎక్కడికక్కడ ఇరుపార్టీల నాయకులను కార్యకర్తలను అరెస్టు చేశారు.అధికారంలో ఉన్నప్పుడు అక్రమంగా కాలువ నీళ్ళను గుండారంలో నిర్మించుకున్న ఫామ్ హౌస్ కు రసమయి తరలించుకుపోయాడని కాంగ్రెస్ నేతలు ఆరోపించారు. రసమయి తీరుపై ఆరు మండలాల కాంగ్రెస్ అధ్యక్షులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే పై చేసిన ఆరోపణలు నిరూపించకుంటే తరిమికొట్టక తప్పదని హెచ్చరించారు. బహిరంగ చర్చకు రాకుంటే ఫామ్ హౌస్ ను ముట్టడిస్తామని హెచ్చరించారు. నియోజకవర్గంలో తిరగకుండా చేస్తామన్నారు.మాజీ ఎమ్మెల్యే రసమయి తోపాటు బీఆర్ఎస్ శ్రేణులు కాంగ్రెస్ వైఖరిని ఎండ గట్టేందుకు సిద్ధం కాగా పోలీసులు అడ్డుకొని అరెస్టు చేశారు. బెజ్జంకి మండలం గుండారంలోని ఫామ్ హౌస్ లో ఉన్న రసమయిని గృహ నిర్బంధం చేశారు. కాంగ్రెస్ తీరు, ఎమ్మెల్యే వైఖరిపై రసమయి బాలకిషన్ ఆందోళన వ్యక్తం చేశారు. తాను చేసిన ఆరోపణలు నిరూపించేందుకు సిద్ధంగా ఉన్నానని విచారణ జరిపిస్తే అన్ని బయటపడుతాయని స్పష్టం చేశారు. ఎమ్మెల్యే అవినీతిని కప్పిపుచ్చుకోవడానికి 6 మండలాలకు చెందిన కాంగ్రెస్ శ్రేణులు తన ఫామ్ హౌస్ పై దాడి చేసి తనను చంపేందుకు ఉసిగొలిపాడని ఆరోపించారు. ప్రజాక్షేత్రంలో ఎదుర్కొంటామని స్పష్టం చేశారు. కొద్దిరోజులుగా మానకొండూరు నియోజకవర్గం లో ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్యే మద్యం మాటల యుద్ధం కొనసాగుతుంది. చివరకు బహిరంగ చర్చకు సవాళ్ళ పర్వం ఉద్రిక్తతకు దారి తీసింది. ఇరు పార్టీల శ్రేణులను అరెస్టు చేసిన పోలీసులు తాత్కాలికంగా ఆందోళనకు కట్టడి చేశారు. ఇరు పార్టీలు తగ్గేదేలేదంటు ఎంతటికైనా తెగించడంతో రాజకీయ పోరాటం ఎటువైపు దారి తీస్తుందోనని సర్వత్రా రాజకీయంగా చర్చనీయాంశంగా మారింది.

# క్రాస్ రోడ్స్ లో తీన్మార్ మల్లన్న

హైదరాబాద్, **చిత్తూరు ఎక్స్‌ప్రెస్ ::** తీన్ మార్ మల్లన్న అలియాస్ చింతపండు నవీన్. కాంగ్రెస్ పార్టీ నుంచి తాజాగా బహిష్కరణకు గురైన ఎమ్మెల్సీ. కులగణన సర్వేని బహిరంగంగా తగులబెట్టి అధిష్టానం ఆగ్రహానికి గురైన మల్లన్న, తేగేవరకూ లాగి చివరకు అధికార కాంగ్రెస్‌కు దూరమయ్యారు. కానీ ఎమ్మెల్సీ పదవికి మాత్రం రాజీనామా చేయబోనంటూ, అలా కంటిన్యూ అవుతున్నారు. ఇంతవరకూ అంతా బాగానే ఉంది. అయితే తాజా పరిణామాలు చూస్తుంటే ఈ ఎమ్మెల్సీ మల్లన్న, ఆ తీన్‌మార్ మల్లన్నేనా అనేంతలా పరిస్థితులు మారిపోయాయి. లేకా పరిస్థితులకు అనుకూలంగా మల్లన్న మారిపోయారా అనిపిస్తోంది ఆయనను దగ్గరగా గమనిస్తున్నవారికి. తాజాగా బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ అసెంబ్లీ తీర్మానం చేసింది. మండలికి పంపిన బిల్లు సైతం ఆమోదం పొందింది. అయితే ఇక్కడ ట్విస్ట్ ఏంటంటే..ఏ కులగణన సర్వే తప్పుల తడక అంటూ రేవంత్ రెడ్డి సర్కార్‌పై దుమ్మెత్తిపోశాడో మల్లన్న, అదే కులగణన సర్వే ఆధారంగా బీసీలకు కేటాయించిన 42శాతం రిజర్వేషన్లకు మాత్రం మద్దతు తెలిపేశారు. బీసీ జనాభా సర్వేలో తగ్గించారు. లక్షల మంది బీసీలు, బతికున్న చనిపోయినట్లుగా సర్వేలో తప్పుడు లెక్కులు చూపించారు అంటూ రోజుల తరబడి ప్రచారం చేసిన మల్లన్నకు ఇప్పుడు ఏమైంది. కులగణన సర్వేపై ఆగ్రహంతో ఆ ప్రతులు కాల్చివేసి, బహిరంగంగా చేసిన విమర్శలే కదా మల్లన్నను కాంగ్రెస్ నుంచి సస్పెండ్ అయ్యేలా చేసింది. జరిగిన నష్టం జరిగిపోయిన తరువాత ఇప్పుడు మళ్లీ సర్వే ఆధారంగా కేటాయించిన రిజర్వేషన్లపై మల్లన్న ఎందుకు మెత్తబడ్డారు. బీసీలకు మద్ధతుగా ఒక్క గొంతు అరచి గీపెట్టుకున్నా



ఫలితం లేదు అనుకుని సర్దుకుపోయారా, లేక ఒకవేళ తాను బిల్లును వ్యతిరేకిస్తే ఎవరైతే తన బలంగా భావించి రాజకీయాల్లో సాహసోపేత నిర్ణయాలు తీసుకుంటున్నాడో అటువంటి బిసిలను దూరం చేసుకుంటే రాజకీయం మనుగడ కష్టమని భావించారా అనే విమర్శలు వినిపిస్తున్నాయి. అడిగింది ఎలాగో రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇవ్వదు, ఇచ్చిన దానితోనే సర్దుకుపోదామని వెనక్కి తగ్గారు అనే వాదలు కూడా ఉన్నాయి. ఇలా మల్లన్న నాలుక మడతపెట్టడంపై రాజకీయ ప్రయోజనాలు ఎలా ఉన్నా... బిసిలకు వ్యతిరేకత లేకండా సేఫ్ గేమ్ అడుతున్నారని అర్ధమవుతోంది. తాజాగా కేటిఆర్‌ను మల్లన్న అసెంబ్లీ లాబీలో కలవడం పెనుదుమారం రేపింది. బిఆర్ఎస్ అధికారంలో ఉన్నన్నాళ్లు రోజూ కేసిఆర్, కేటీఆర్,హరీష్‌రావు ఇలా గత ప్రభుత్వాన్ని తిట్టినతిట్టు తిట్టకుండా తన సోషల్ మీడియా వేదికపై దుమ్మెత్తిపోశారు మల్లన్న. ఆయన చేసిన ఆరోపణలు అన్నీఇన్నీ కాదు, ఒక్కమాటలో చెప్పాలంటే గత ప్రభుత్వం కూలిపోవడంలో మల్లన్న విమర్శలు సైతం కొంతవరకూ పని చేశాయి. ఇప్పుడు కేటీఆర్‌ను కలిసిన మల్లను చూస్తుంటే తీన్‌మార్ మల్లనేనా అనిపిస్తోంది. బిసి బిల్లుకు బిఆర్ఎస్ మద్ధతు కోరడంతోపాటు జంతర్‌మంతర్ దీక్షకు రావాలంటూ కేటీఆర్‌ను ఆహ్వానించడం, గతం గతః అన్నట్లు కేటీఆర్ సైతం నవ్వుతూ మల్లన్నతో మంతనాలు చేయడం చూస్తున్నవారు సైతం షాకైయ్యారు. బిఆర్ఎస్ మద్దతు ఎలాగో కాంగ్రెస్ కోరుతుంది. కానీ పని గట్టుకుని మల్లన్న కేటీఆర్‌ను కలవడం చూస్తుంటే బిఆర్ఎస్‌కు దగ్గరయ్యేందుకు ప్రయత్నాలు మొదలు పెట్టారా అనే టాక్ కూడా వినిపిస్తో?ంది. ఇదిలా ఉంటే మల్లన్న తాజాగా వ్యహరిస్తున్న తీరుపై అనేక సందేహాలు లేకపోలేదు. రేవంత్‌రెడ్డికి అత్యంత సన్నిహితుడైన మల్లన్న ఉన్నట్లుండి ఎందుకిలా మారిపోయారు. బిఆర్ఎస్‌ను పొట్టుపొట్టున తిట్టి, రేవంత్కు జాన్ జిగిరి అయ్యాడు. మరి ఉన్నట్లుండి ఇలా రేవంత్‌కు రామ్‌రామ్ చెప్పి బిఆర్ఎస్ నేతలతో మంతనాలు చేయడానికి అంత వ్యక్తిగత కారణాలు లేవు. అలా అని బిసిల కోసమే అంటే ఇప్పుడు ఇచ్చిన రిజర్వేషన్‌తో సరిపెట్టకుంటూ సై అంటున్నారు. ఇలా ఇవన్నీ చూస్తుంటే రేవంత్ రెడ్డి చెప్పినట్లు మల్లన్న పొలిటికల్ గేమ్ ఆడుతున్నారు అందుకే కటీఫ్ చెప్పినట్లే చెప్పి, కార్యాచరణ మాత్రం అమలు చేస్తున్నారానే విమర్శలు వినిపిస్తున్నాయి

## ఎస్సీ వర్గీకరణ కోసం చంద్రబాబు...

కలిశానని తెలిపారు. తమ పేర్లకు చివర కులాల పేర్లను పెట్టుకోవడం అగ్రవర్ణాల్లోనే చూస్తుంటామని, కానీ మంద కృష్ణ తన పేరు చివరన కులం పేరును పెట్టుకోవడం సాహసోపేతం అని అభివర్ణించారు. ఇక, ఏపీలో మాల కులస్తులు ఎక్కువగా ఉంటారని, తెలంగాణలో మాదిగలు ఎక్కువగా ఉంటారని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు. అదే విధంగా ఇతర రాష్ట్రాల్లోనూ ఆయా కులాల జనాభాలో తేడాలు ఉన్నాయని తెలిపారు. ఇలా ఒక్కో చోట ఒక్కో కులం ఆధిక్యంలో ఉందని, ఈ నేపథ్యంలో వర్గీకరణ చేయడం అనేది ఎంతో సమతుల్యంతో చేయాల్సిన పని అని అభిప్రాయపడ్డారు. చంద్రబాబు నాయకత్వంలోని ఎన్డీయే కూటమి ప్రభుత్వం తీసుకువచ్చిన ఎస్సీ వర్గీకరణ బిల్లును జనసేన తరఫున మనస్ఫూర్తిగా అంగీకరిస్తున్నామని పవన్ కల్యాణ్ తెలిపారు.

## తెలంగాణ ఉద్యమంలో...

రేవంత్ రెడ్డి అన్నారు. మొదటిసారి వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. హైదరాబాద్‌లోని రవీంద్ర భారతిలో 'ప్రజాపాలనలో కొలువుల పండుగ' కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. కారుణ్య నియామకాలు క్రమం తప్పకుండా చేపట్టాల్సిన బాధ్యత ప్రభుత్వానిదేనని ఆయన స్పష్టం చేశారు. కారుణ్య నియామకాలు చేపట్టకపోవడం వల్ల చాలామంది పదేళ్లు నష్టపోయారని ఆయన విమర్శించారు. జాబ్ క్యాలెండర్‌తో పాటు కారుణ్య నియామకాలు కూడా ఇవ్వాల్సిందేనని ఆయన అన్నారు. తెలంగాణ ఉద్యమంలో నిరుద్యోగుల పాత్ర మరువలేనిదని ఆయన గుర్తు చేశారు. స్వరాష్ట్రం వచ్చినా నిరుద్యోగుల కల నెరవేరలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. పేదలు, బడుగుబలహీన వర్గాల వారే పోటీ పరీక్షలకు సిద్ధమవుతారని ఆయన అన్నారు. నిరుద్యోగుల బాధలను ప్రజా ప్రభుత్వం గుర్తించిందని ముఖ్యమంత్రి వ్యాఖ్యానించారు. అందుకే ఏడాదిలో 59 వేల ఉద్యోగాలను ఇచ్చామని తెలిపారు. నిరుద్యోగులను నిర్లక్ష్యం చేయడం వల్లే గత ఎన్నికల్లో బీఆర్ఎస్ ఓడిపోయిందని ఆయన అన్నారు. ఉద్యోగాలు ఇవ్వని వారికి ఓట్లు, ఉద్యోగాలు ఎందుకని యువత బీఆర్ఎస్‌ను ఓడించిందని అన్నారు. నిరుద్యోగుల బాధలు తనకు తెలుసని ఆయన అన్నారు. ఉద్యోగ ఖాళీలను పెండింగ్‌లో ఉంచవద్దని ఆదేశించినట్లు చెప్పారు. పరీక్షలు నిర్వహించి నెలల వ్యవధిలోనే ఫలితాలు వెల్లడించామని ఆయన అన్నారు.


## జగన్ ఆంధ్రా...

మారింది. మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి తనను తాను ఏపీ సద్దాం హుస్సేన్ గా భావించారు. అందుకే మరో 30 ఏళ్ల పాటు తానే పదవిలో ఉంటానని నమ్మి.. అంత విలాసవంతమై భవనాన్ని నిర్మించారు' అని చెప్పుకొచ్చారు. లోకేష్ మాట్లాడుతూ.. 'మా తాత, నాన్న ఇద్దరు ముఖ్యమంత్రులుగా పని చేశారు. కానీ వారి హయాంలో నేను ఇంత విలాసవంతమైన భవనాన్ని, ఇంత పెద్ద గదులను చూడలేదు. శీశ్ మహల్ నిర్మాణం కారణంగా పర్యావరణ, అటవీ, వాతావరణ మార్పుల శాఖ రాష్ట్ర ప్రభుత్వం మీద 200 కోట్ల రూపాయల జరిమానా విధించింది' అని తెలిపారు. 'వైసీపీ అధ్యక్షుడిది చాలా చిన్న కుటుంబం. ఆయన తల్లి, సోదరిలను కుటుంబం నుంచి పంపించి వేశారు. ప్రస్తుతం ఆయన, భార్య, పిల్లలు మాత్రమే ఉన్నారు. కేవలం నలుగురు కుటుంబ సభ్యుల కోసం 700 కోట్ల రూపాయల ఖర్చు చేశారు. ఆఖరికి ప్రధాన మంత్రి కూడా ఇంత పెద్ద ఇంట్లో నివాసం ఉండరు' అని చెప్పుకొచ్చారు. తమ ప్రభుత్వం ఆ భవనాన్ని ఎలా వినియోగించుకోవాలి అనే అంశంపై ఆలోచనలు చేస్తుంది అని తెలిపారు.

## సహకారం...

ట్యాగ్ చేస్తూ బిల్ గేట్స్ రీట్వీట్ చేశారు. కాగా, ముఖ్యమంత్రి చంద్రబాబు, బిల్ గేట్స్ మధ్య ఢిల్లీలో బుధవారం కీలక భేటీ జరిగింది. ఈ సమావేశంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కీలక రంగాల్లో అభివృద్ధి సాధించేందుకు బిల్ అండ్ మిలిందా గేట్స్ ఫౌండేషన్ ముందుకు వచ్చింది. ఆరోగ్య సంరక్షణ, మెడికల్ టెక్నాలజీ, విద్య, వ్యవసాయం వంటి రంగాల్లో టెక్నాలజీ వినియోగం పెంపొందించే విషయంలో సహకరిస్తానని బిల్ గేట్స్ హామీ ఇచ్చారు. అలాగే కృత్రిమ మేధ వంటి అధునాతన సాంకేతిక పరిజ్ఞానం వినియోగంపైనా ఉమ్మడి కార్యాచరణ ప్రారంభించాలని నిన్న జరిగిన భేటీలో నిర్ణయించారు. దాదాపు గంట సేపు కీలక అంశాలపై చర్చించి ఒప్పందాలు కుదుర్చుకున్నారు. ఈ మేరకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, గేట్స్ ఫౌండేషన్ ఎంఓయూపై సంతకాలు చేశాయి. ఈ భేటీని ప్రస్తావిస్తూ సీఎం చంద్రబాబు ట్వీట్ చేయగా.. తాజాగా బిల్స్ గేట్స్ సైతం రీట్వీట్ చేశారు.

## దొంగల్లా వచ్చి...



రిజిస్టర్ లో సంతకం చేశాక అసెంబ్లీ నుంచి గాయబ్ అయిపోతున్నారని విమర్శించారు. రిజిస్టర్ లో సంతకం పెట్టిన పలువురు ఎమ్మెల్యేలు సభలో కనిపించడంలేదన్నారు. ప్రజలు ఎన్నుకున్న ప్రతినిధులు ఇలా చేయడమేంటని ప్రశ్నించారు. వైసీపీ సభ్యులను ఉద్దేశించి స్పీకర్ చేసిన ఈ వ్యాఖ్యలు సంచలనంగా మారాయి. గవర్నర్ ప్రసంగం తర్వాత వైసీపీకి చెందిన ఏడుగురు ఎమ్మెల్యేలు సంతకాలు చేసి సభలో నుంచి వెళ్లిపోయారు. దీనిపై సీరియస్ అయిన స్పీకర్ అయ్యన్నపాత్రుడు.. తన దృష్టిలో ఆ ఎమ్మెల్యేలకు అంత అవసరంలేదన్నారు. ప్రజలు ఎన్నుకున్న నేతలుగా సభకు హాజరై మాట్లాడవచ్చని సూచించారు. ప్రశ్నలు అడిగిన సభ్యులు కూడా కొంతమంది సభలో నుంచి మధ్యలోనే వెళ్లిపోతున్నారని విమర్శించారు. తాము అడిగిన ప్రశ్నలకు ప్రభుత్వం చెప్పే జవాబు ఏంటని తెలుసుకోకుండా వెళ్లిపోతున్నారని చెప్పారు. ఇటువంటి సంప్రదాయం మంచిది కాదని స్పీకర్ అయ్యన్నపాత్రుడు చెప్పారు. ఆపై అటెండెన్స్ రిజిస్టర్‌లో సంతకాలు చేసిన తర్వాత సభలో కనిపించని ఏడుగురు ఎమ్మెల్యేల పేర్లను స్పీకర్ చదివి వినిపించారు.

## పంచాయతీవేలం పాటను...
# మూడేళ్లకు ఒకసారి జరపండి.



వరదయ్యపాలెం,చిత్తూరు ఎక్స్ ప్రెస్, మార్చి 20: వరదయ్యపాలెం పంచాయతీ వేలం పాట ను బుధవారం నాడు ఈఓ బసిరెడ్డి ఆధ్వ ర్యంలో సర్పంచ్ జ్యోతి,వైస్ సర్పంచ్ బొప్పన చంద్రబాబు ఆధ్వర్యంలో నిర్వహించారు.సూళ్లూరుపేట డిఎల్పిఓ సిహెచ్ ముఖ్య అధికారిగా హాజరయ్యారు.ఈ సందర్భంలో ఇకపై 3 సంవత్సరాలకు ఒకసారి పంచాయతీ వేలం పాట నిర్వ హించాలని,వరదయ్యపాలెం పంచాయతీ అద్దె గదుల్లో వ్యాపారం చేసుకునే వ్యాపా రులు,నాయకులు సమక్షంలో సూళ్లూరు పేట డిఎల్పిఓ సి హెచ్ రవీంద్రబాబు కు వినతిపత్రం సమర్పించారు.ప్రతి సంవ త్సరము వేలం పాట ఆర్థికంగా నిలదొక్కు కొలేక పోతున్నామని అధికారులు వద్ద వాపోయారు.జిల్లా దృష్టికి తీసుకెళతానని డిఎల్పిఓ తెలిపారు.ఈ కార్యక్రమంలో టీడీపీ క్లస్టర్ ఇంచార్జి పన్నెం నిర్మల్,మాజీ దేవాంగ కార్పొరేషన్ డైరెక్టర్ బొప్పన తిలక్ బాబు,వార్డు మెంబెర్లు దొడ్డి సిద్దలయ్య, కల్లూరుమోహన్,మునిభూషణమ్మ,ఫతాన్,గ్రామస్తులు పాల్గొన్నారు.

## కొత్తపల్లి మిట్ట సంత వేలం దక్కించుకున్న .....
# స్టైలా ఏజయ చంద్రారెడ్డి
### కొత్తపల్లి మిట్ట సంత వేలం తొమ్మిది లక్షల 15 వేలు




ఎస్ఆర్ పురం, చిత్తూరు ఎక్స్ ప్రెస్,మార్చి20: ఎస్ఆర్ పురం మండలం కొత్తపల్లి మిట్ట వారపుసంత వేలంపాట గురువారం కొత్తపల్లి సచివాలయంలో నిర్వహించారు ఈ వేలంపాటలో అధికారం ప్రతిపక్ష పార్టీలు పోటీ పడ్డాయి అయితే వైసిపి పార్టీ యువ నాయకుడు స్టైలా ఏజయచంద్రారెడ్డి సంత వేలంలో తొమ్మిది లక్షల 15 వేలు కు కొత్తపల్లి మిట్ట సంతను వేలంపాటలో దక్కించుకున్నారు కొత్తపల్లి సంత వేలం పాట దక్కించుకోవడంతో కొత్తపల్లి మిట్ట వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు సాము సర్పంచ్ ఢిల్లీయ్యా ,చిరంజీవి లోకనాథరెడ్డి, సతీష్ ,ధరణి ,శేషాద్రి, కిరణ్ ,మాధవన్ భారత్ ,మని, సాయి ,సురేంద్ర ,ధనుష్ ,భావణేష్ ,వైసీపీ నాయకులు స్టైలాఏజయ చంద్రారెడ్డిని ను ఘనంగా సన్మానించి సత్కరించారు.

## మసీదులను దేవాలయాలను......
# పరిశుభ్రంగా ఉంచండి



పీలేరు, చిత్తూరు ఎక్స్ ప్రెస్, మార్చి 20: అన్నమయ్య జిల్లా పీలేరు పట్టణంలో ని దేవాలయాలు మసీదులను ఉగాది మరియు రంజాన్ సందర్భంగా పరిస రాలను పరిశుభ్రంగా ఉంచాలని సర్పంచ్ హబీబ్ భాషా తెలిపారు ఈ సందర్భంగా రోడ్లను పరిశుభ్రం చేయాలన్నారు ఈ కార్యక్రమంలో సానిటరీ ఇన్స్పెక్టర్ నౌషాద వార్డు మెంబర్లు విక్టరీ వెంకటరమణారెడ్డి అబిద్ మరియు పంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.


## కులం పేరుతో అధికారులపై ......
# ఆరోపణలు తగవు



పీలేరు,చిత్తూరు ఎక్స్ ప్రెస్, మార్చి 20: అన్నమయ్య జిల్లా పీలేరు మండలం లోని ఉన్నతాధికారులపై గత కొంత కాలంగా కులం పేరు అడ్డం పెట్టుకొని కొంతమంది నిరాధారమైన ఆరోపణలు చేస్తున్నారని కాంగ్రెస్ పార్టీ విద్యార్థి విభాగం ఎన్ ఎస్ యు ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు అమృత తేజ అన్నారు అధికారులు అంటే కులానికో పార్టీలకు అతీథులు కాదన్నారు.

# టమాటా రైతులని ఆదుకోవాలి
## ఎమ్మెల్యే నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి

పీలేరు,చిత్తూరు ఎక్స్ ప్రెస్, మార్చి 20: అన్నమయ్య జిల్లా పీలేరు రాష్ట్రంలో టమాటా రైతులకు గిట్టుబాటు ధరలు కల్పించి ప్రభుత్వమే టమేటా కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని పీలేరు ఎమ్మెల్యే నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి తెలిపారు. అసెంబ్లీలో ఆయన మాట్లాడు తూ దక్షిణ భారతదేశంలోని అతిపెద్ద టమాటా మార్కెట్ లు మదనపల్లి కలికిరి కలకడ గుర్రంకొండ మండలాల్లో ఉన్నాయ న్నారు. దళారీ వ్యవస్థను రూపుమాపి రైతులకు మేలు చేయాలన్నారు.



# ప్రత్యేక అలంకరణలో సత్యమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట



కల్లూరు,చిత్తూరు ఎక్స్ ప్రెస్,మార్చి 20: పులిచెర్ల మండలం కమ్మపల్లి పంచాయతీ గంటా వారి పల్లెలో గురువారం ఉదయం సత్యమ్మ తల్లి ని ప్రత్యేక అలంకరణలో అలంకరించి విగ్రహ ప్రతిష్ట నిర్వహించారు. ఉదయం సత్యమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట లో అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి పురవీధులలో గ్రామోత్సవం నిర్వహించారు. ఆలయంలో ఉదయం అమ్మవారికి విశేష పూజలు నిర్వహించి అర్చనలు, పూజలు జరిపి నైవేద్యం సమర్పించి మహా మంగళహారతి గావించారు. అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి, వాయిద్యాల నడుమ ఊరేగింపు కార్యక్రమం నిర్వహించారు. ఆలయ అర్చకులు హరినాధ ఆచారి స్వామి, మహేష్ ఆచారి స్వామి అమ్మవారికి విశేష పూజలు నిర్వహించి ప్రత్యేకంగా అలంకరించి హెూమాలు నిర్వహించారు. సత్తెమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట లో గ్రామస్తులు చెక్కభజనలు కోలాటాలు వాయిద్యాల నడుమ ఊరేగింపు కార్యక్రమం ఆనందోత్సాహాల నడుమ నిర్వహించారు. అమ్మవారి అలంకరణ లో గ్రామస్తులు కేరింతలు కొడుతూ సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు గంటా రమేష్ ,గేసు సిద్దయ్య, చెక్క యర్రయ్య గంటా ప్రభాకర్, సునకంటి బాలాజీ గంటా రామ్మూర్తి, నరసింహులు, సునకంటి శ్రీరాములు ,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.గ్రామాలలో సత్యమ్మ విగ్రహ ప్రతిష్ట చేయదలచిన వారు స్వామి హరినాధ్ ఆచారి ఫోన్ నెంబర్ 9000047575 కి సంప్రదించవచ్చునని ఆయన ఒక ప్రకటనలో తెలిపారు.

# బాల్యం నుంచే సేవాగుణం అలవరచుకోండి
## డాక్టర్ యల్లంపాటి కోటేశ్వరబాబు







శ్రీకాళహస్తి,చిత్తూరు ఎక్స్ ప్రెస్, మార్చి 20: శ్రీకాళహస్తి తొట్టంబేడు బాల్యం నుంచే సేవాగుణం అలవరచుకో వాలని ప్రముఖ సంఘ సేవకులు, శ్రీకాళహస్తి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు డాక్టర్ యల్లంపాటి కోటేశ్వరబాబు సూచించారు. వేసవి నేపథ్యంలో తొట్టంబేడు మండల పరిధిలోని బసవయ్యనపాళెం ప్రాథమిక పాఠశాల, అంగన్ వాడీ కేంద్రం, భవిత కేంద్రంలో 65మంది, రామచంద్రాపురం పాఠశాలలో 85మంది, అంగన్ వాడీ కేంద్రంలో 20మంది పిల్లలకు గురువారం ఆయన ఓఆర్ఎస్ ప్యాకెట్లు, గుడ్ డే బిస్కెట్ ప్యాకెట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా యల్లంపాటి కోటేశ్వరబాబు మాట్లాడుతూ ఈ వేసవిలో ఎండతీవ్రత చాలా ఎక్కువగా ఉందన్నారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు వైద్యుల సలహా మేరకు ఓఆర్ఎస్ ప్యాకెట్లు పంపిణీ చేయాలని నిర్ణయించానని ఆయన చెప్పారు. ఇందులో భాగంగా ఇప్పటికే శ్రీకాళహస్తి మండలంలో ఈ కార్యక్రమం పూర్తి చేశామన్నారు. ప్రస్తుతం తొట్టంబేడు మండలంలోని విద్యార్థులకు ఓఆర్ఎస్, గుడ్ డే బిస్కెట్లు పంపిణీ చేస్తున్నామని కోటేశ్వరబాబు చెప్పారు. ఇక బడి పిల్లలు ఎండ సమయంలో బయట రాకుండా ఆరోగ్యం కాపాడుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## పేద విద్యార్థులకు యువతేజం ట్రస్ట్ వారిచే .....
# పౌష్టికాహారం కిట్లను పంపిణీ




శ్రీకాళహస్తి, చిత్తూరు ఎక్స్ ప్రెస్, మార్చి 20: శ్రీకాళహస్తి ఏర్పేడు మండలం పోతుమాను గుంట ఎస్.టి కాలనీలోని నిరుపేదలైన పేద విద్యార్థులకు యువతేజం ట్రస్ట్ వారిచే పౌష్టికాహారం కిట్లను గురువారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా యువతేజ ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షులు డా. కరిముల్లా మాట్లాడుతూ ది శందాసాని ఫౌండేషన్ హాంకాంగ్ వారి ఆర్థిక సహాయంతో పేద పిల్లలకు చదువుతోపాటు ఆరోగ్యం ఉంటేనే రాణిస్తారని 30 మంది పేద విద్యార్థులను గుర్తించివారికి పౌష్టికఆహారం కిట్లు పంపిణీ చేశారు. ఈ కిట్ లో ఎండు ఖర్జూర,ఎండు ద్రాక్ష,రాగి పిండి,శనిగుంట,బూరుగుంట్లు, రాగి బిస్కెట్స్,కాజు బిస్కెట్స్ , నువ్వు లుంటా,టాటాగ్లూకోస్,ఆపిల్స్,దానిమ్మ,అరటి పండ్లు, అందించారు. కౌశిక విలువలు కలిగిన ఆహారాన్ని తీసుకుంటే కిషోర్ బాలికలు ఆరోగ్యంగా ఉంటారనితెలిపారు. తమ పిల్లలకు పౌష్టికాహారం కిట్లు పంపిణీ చేసినందుకు దాతలకు తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో చంద్రశేఖర్ ప్రజాప్రతి ట్రస్ట్ కోఆర్డినేటర్ లక్ష్మీనరసింహ చారిటేబుల్ ట్రస్ట్ వ్యవస్థా పక అధ్యక్షులు శైలజ, పద్మజా,యువతేజం ట్రస్ట్ అధ్యక్షులు సంపత్,ఆర్గనైజింగ్ సెక్రె టరీ జోగేంద్ర,సోషల్ మీడియా ఇంచార్జ్ మహేష్ కృష్ణ, వాలంటరీలు ,విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# పర్వదినం.. ఈద్గా సుందరీకరం శరవేగంగా అభివృద్ధి పనులు



శ్రీకాళహస్తి,చిత్తూరు ఎక్స్ ప్రెస్, మార్చి 20: శ్రీకాళహస్తి రంజాన్ పర్వదినాన్ని పురస్క రించుకుని శ్రీకాళహస్తి పట్టణంలోని ప్రధాన మైన ఈదులగుంట ఈద్గాలో ఏర్పాట్లు శరవేగంగా సాగుతున్నాయి. ఈద్గా కమిటీ సలహాలు, సూచనలతో ఎక్కడా ఎటు వంటి ఇబ్బంది కలుగకుండా సుందరీకరణ పనులకు శ్రీకాళహస్తి నియోజకవర్గ శాసన సభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి, శ్రీకారం చుట్టారు. ఆ మేరకు ఈద్గా ప్రాంత మంతా చదును చేసే పనులు ఊపందు కున్నాయి. పండుగ రోజు ముస్లీం సోదరు లు సామూహికంగా ప్రార్ధనలు చేసేందుకు అవసరమైన ఏర్పాట్లు చేస్తున్నారు. ముస్లీం మైనారిటీలకు ఇచ్చిన హామీ మేరకు ఇటీవల అసెంబ్లీ వేదికగా శ్రీకాళహస్తిలోని ఈద్గాలు, దర్గాలు, షాదీఖానాలు, బర్రెల గ్రౌండ్ల దుస్థితిని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని కోరారు. గతంలో ముస్లీం సోదరులతో కలిసి ఎమ్మెల్యే ఈదులగుంట ఈద్గా పరిశీలన సమయంలో అభివృద్ధికి హామీ ఇచ్చారు. ఆ మేరకు నెలకొన్న సమస్యల పరిష్కారం సంక్షేమం కోసం అసెంబ్లీలో ప్రస్తావించారు. ఇప్పుడు రానున్న రంజాన్ పర్వదినం నాటికి ముస్లీం సోదరుల పవిత్ర ప్రార్ధనలకు ఎటువంటి అసౌకర్యం ఉండకూడదనే సంకల్పంతో ఎమ్మెల్యే కమిటీ సలహాలు, సూచనలతో సాంప్రదాయంగా ఈద్గా అభి వృద్ధి పనులను చేపట్టారు. ఇప్పడీ పనులు శరవంగా సాగుతున్నాయి. తొలివిడతగా ముళ్ళపొదలు, పిచ్చిమొక్కలు పెరిగిపోయి గుంతలు మిట్టలుగా మారిన ఈద్గా పరిస రాలను పరిశుభ్రం చేయించే పనులకు శ్రీకారం చుట్టారు. రంజాన్ పర్వదినం నాటికి దశలవారీగా చేపట్టిన అభివృద్ధి పనులు పూర్తి చేసుకుని అవసరమైన సదుపాయాలతో ఈద్గా సుందరకంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా ఎమ్మెల్యే సాగు తున్న. ఈ పనులను ఎప్పటికప్పుడు అసెంబ్లీ సమావేశాల నిమిత్తం రాజధాని అమరావతికి వెళ్లినా పరిస్థితులను తెలుసుకుంటూ పరుగులు తీయిస్తున్నారు. రెండుమూడు రోజుల్లో ఇక్కడ చేపట్టిన పనుల పరిశీలనకు ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి రానున్నారు. ఇదిలా ఉంటే. ఈదులగుంట ఈద్గా సుందరీకరణకు సాగుతున్న పనుల తో ముస్లీం సోదరులు, సోదరీమణుల్లో హర్షం వ్యక్తమవుతోంది. నాడు ఈదుల గుంట ఈద్గాకు స్వర్గీయ మాజీ మంత్రి బొజ్జల గోపాలకృష్ణారెడ్డి స్థలం కేటాయిస్తే నేడు ఆయన తనయుడు శ్రీకాళహస్తి నియోజకవర్గ శాసనసభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి సకల సౌకర్యాల కల్పించడానికి సుందరీకరణకు శ్రీకారం చుట్టడం పట్ల తమ కృతజ్ఞతలను తెలియజేస్తున్నారు.

# డొక్కా సీతమ్మ అన్నదాన కార్యక్రమం

శ్రీకాళహస్తి, చిత్తూరు ఎక్స్ ప్రెస్, మార్చి 20:(శ్రీకాళహస్తి నియోజకవర్గ జనసేన పార్టీ ఇంఛార్జి వినుత కోటా ఆధ్వర్యంలో ఆంధ్రుల అన్నపూర్ణ డొక్కా సీతమ్మ స్ఫూర్తి తో శ్రీకాళహస్తి పట్టణం నందు ప్రతి గురువారం మధ్యాహ్నం బస్టాండ్ సెంటర్లో అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నారు. 36 వ వారం బస్టాండ్ సెంటర్లో అన్నదానం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తొట్టంబేడు మండల ఇంచార్జ్ పేట చంద్ర శేఖర్, రిటైర్డ్ ఎమ్మార్వో చంద్రశేఖర్,పట్టణ ప్రధాన కార్యదర్శి పేట చిరంజీవి, దినేష్, వెంకటరమణ యాదవ్,దినేష్,శీను,ముని చంద్ర,వెంకటేష్,దినేష్,ముని కుమార్, సాయి,చందు,మహేష్,చందు,దివాకర్,వీర మహిళలు,కవిత,శారద,గాయత్రి,బత్తేమ్మ, సుబ్బమ్మ, పాల్గొన్నారు.



## అంగన్వాడీలలో పిల్లలందరికీ .....
# బాల్య విద్య నాణ్యతను మెరుగుపరచాలి
### ఎంపీడీవో రాజశేఖర బాబు



కల్లూరు,చిత్తూరు ఎక్స్ ప్రెస్, మార్చి20: అంగన్వాడీలలో పిల్లలందరికీ బాల్య విద్య నాణ్యత సమగ్రాభివృద్ధి మెరుగు పరచాలని ఎంపీడీవో రాజశేఖర్ బాబు అన్నారు. పులిచెర్ల మండలం పులిచెర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం పోషణ్ బీ, పడాయి బీ అనే కార్యక్రమం పై అంగన్వాడీ కార్యకర్తలకు అవగాహన కల్పించారు. జిల్లా ఐసిడిఎస్ పిడి వెంకటేశ్వరి ఆదేశాల మేరకు పులిచెర్ల ఐసిడిఎస్ సూపర్వైజర్లు విజయలక్ష్మి ,రమాదేవి శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ జాతీయ విద్యావిధానం 2020లో పిల్లల అభివృద్ధి డొమైన్ లో శారీరక అభివృద్ధిలో వారిని నైపుణ్యాలను పెంపొందించడానికి ఈ శిక్షణ అవసరమని అన్నారు. అంగన్వాడి కేంద్రాల్లో బాల్య విద్య నాణ్యతను మెరుగుపరిచే లక్ష్యంతో పోషణ భీ, పడాయి బీ ప్రారంభించడం జరిగిందన్నారు. అంగన్వాడీ కార్యకర్తలతో ఆదర్శ శీలా, నవచైతన్యం, పోషణ ట్రాకర్, ఫీడింగ్ పద్ధతులు, పోషక లోపాలతో సహా బలోపేతం చేసి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ లు సిద్ధరామయ్య, పోకల తాతయ్య, హెచ్ఎం సయ్యద్, ఉపాధ్యాయులు వెంకట శివ, సయ్యద్, అంగన్వాడి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అంతర్ పంటలతో అధిక లాభాలు



ఎస్ఆర్ పురం,చిత్తూరు ఎక్స్ ప్రెస్, మార్చి 20: ఎస్ ఆర్ పురం,వెదురుకుప్పం మరియూ పెనుమూరు మండలాల్లో క్షేత్ర పరిశీలనలో బాగంగా వేరుశెనగ ప్రధాన పంటలలో అంతర పంటలు సరళ విదానాన్ని రైతులకు అవగాహన కల్పిస్తూ ఏటీఎం మోడల్, ఏ గ్రేడ్ మోడల్ లు రిలేసోయింగ్ చేయాలని, తెలియజేయడం జరిగింది.365 రోజులు పొలాన్ని కప్పివుంచాలని,పంటలు వైవిద్యం తో సంవత్సరం పొడవునా భూమిని కప్పి ఉంచటం వలన భూమిలో సూక్ష్మ జీవుల వైవిధ్యంతో పాటు కలుపు నివారణ,చీడ పీడలు తగ్గడమే కాక కర్బనశాతం పెరిగి నేలలో తేమ శాతం పెరిగి నెలలో తేమను పట్టివుంచే గుణాన్ని కలిగి ఉంటుందని రైతులకు తెలియజేయడం జరిగింది.కూరగాయలు,ఆకుకూరలు వైవిధ్య పంటలు గమణించి వాటి యొక్క ఉపయోగాలు మరియూ రైతు యొక్క ఆదాయం పెరిగే విధంగా ప్రకృతి వ్యవసాయ పద్ధతులను సకాలంలో ఆచరించాలని ప్రాచీన వ్యవసాయం కాకుండా సాంకేతిక పరిశోధనలతో కూడిన ప్రకృతి వ్యవసాయ క్షేత్రాలుగా పంటలు సరళి విధానంతో పంటలు విత్తుకోవాలని జిల్లా ప్రకృతి వ్యవసాయ అధికారి వాసు గారు,రాష్ట్ర స్థాయి రైతు సాధికార సంస్థ నుండి చంద్రశేఖర్ ఆధ్వర్యం లో ఈ పర్యవేక్షణ జరిగినది.మాస్టర్ ట్రైనర్ లు హనుమంతు,ప్రతాప్, ఐ సి ఆర్ పి లు గణపతి, మణెమ్మ,జయారామన్ రైతులు శేషాద్రి రెడ్డి జయచంద్రారెడ్డి,భాస్కరరెడ్డి,రేవతి పాల్గొన్నారు.

## చెక్కునట్టు గ్రామంలో డస్ట్ బిన్ లను
## ఉచితంగా పంపిణీ చేసిన....
# తెలుగు యువత కార్య నిర్వాహక
# కార్యదర్శి చెక్కునత్తం మణి



కుప్పం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, మార్చి 20: కుప్పం మండలం చెక్కునత్తం పంచాయతీ సచివాలయంలో స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్ లో భాగంగా అందరికీ ఉచితంగా డస్ట్ బిన్ లు పంపిణీ చేసి, కుప్పం ప్రజల కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కుప్పం లో ఏర్పాటు చేసిన సదరం క్యాంపు గురించి, వివిధ ప్రభుత్వ పథకాల పై ప్రజలకు అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమం లో రాష్ట్ర తెలుగు యువత కార్య నిర్వాహక కార్యదర్శి చెక్కునత్తం మణి, వి ఆర్ ఓ మహేష్, పంచాయతీ కార్యదర్శి మురళి,సచివాలయం సిబ్బంది,నాయకులు మునిరత్నం, దేవేంద్ర, బాలు, వెంకటాచలం, బీరప్ప, రాము తదితరులు పాల్గొన్నారు.



స్థానిక సర్పంచ్ బండి శశి ఆనంద రెడ్డి ఆధ్వర్యంలో....

## తాగునీటి పైపులు వేశారు.



వెదురుకుప్పం,చిత్తూరు ఎక్స్ ప్రెస్, మార్చి 20: చిత్తూరు జిల్లా వెదురు కుప్పం మండలం పెరుమాళ్ళపల్లి గ్రామపంచాయతీ మట్టి ఇరగమ రెడ్డి ఇండ్లు గ్రామానికి గురువారం రోజు స్థానిక సర్పంచ్ బండి శశి ఆనంద రెడ్డి ఆధ్వర్యంలో తాగునీటి పైపులు వేయడం జరిగినది ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ కె ధనలక్ష్మి మరియు ఆ గ్రామ చంగమ్మ సి ఈశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నూతన ఇరిగేషన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కి ....

## తెలుగుదేశం నేతల సత్కారం



వెదురుకుప్పం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, మార్చి 20: నూతనంగా నియమింపబడిన ఇరిగేషన్ ఈ ఈ గారిని వెదురుకుప్పం మండల తెలుగుదేశం పార్టీ మాజీ మండల అధ్యక్షు డు,క్లస్టర్ ఇంచార్జి మోహన్ మురళి ఆధ్వ ర్యంలోఇరిగేషన్ ఈ ఈ మురళీ కుమార్ ను సత్కరించడం జరిగింది ఈ కార్యక్ర మంలో తెలుగుదేశం పార్టీ గంగాధర్ నెల్లూరు తెలుగు యువత ఉపాధ్యక్షుడు బోడిరెడ్డి సుధాకర్ రెడ్డి, బుచ్చిరెడ్డి కండిగ నీటిపారుదల సంఘం అధ్యక్షులు కే.దామో దర్ రెడ్డి సర్పంచ్ నవనీతమ్మ కుమారుడు దామోదర్ రెడ్డి, గంటావారిపల్లి మాజీ సర్పంచ్ బాబురెడ్డి,తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు దేవరాజులనాయు డు, మండల తెలుగుదేశం పార్టీకార్యదర్శి మధు,జనసేన పార్టీ వెదురుకుప్పం మండల కార్యదర్శి ముని, తదితరులు పాల్గొన్నారు.

కన్యకా పరమేశ్వరి అమ్మవారి మహా కుంభవిషకానికి ....

ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడుని ఆహ్వానించిన

## ఆర్య వైశ్య సంఘం తరపున గిరిధర్ బాబు



కుప్పం,చిత్తూరు ఎక్స్ ప్రెస్,మార్చి 20: కుప్పం పాతపేట లో వున్న శ్రీవాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి మహా కుంభవిషకానికి ఈ నెల్ల 21 నుండి 24 వరకు జరిగే కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ని ఉండవల్లి నివాసంలో ఆహ్వానించిన ఆర్య వైశ్య సంఘం తరపున నాయకులు గిరిధర్ బాబు.

## వైసీపీకి ఎమ్మెల్సీ మర్రి రాజీనామా...

గుంటూరు : అసలే ఎండాకాలం.. ఆపై వివరీతమైన ఉక్కుపోత. ప్రస్తుతం ఫ్యాన్ పార్టీలో అదే జరుగుతోంది. ఫ్యాన్ గాలి సరిగా తగలక ఫ్యాన్‌కు దూరంగా ఉండాలని డిసైడ్ అయ్యారు కొందరు నేతలు. తాజాగా పల్నాడుకు చెందిన ఎమ్మెల్సీ మర్రి రాజశేఖర్ ఆ పార్టీకి రాంరాం చెప్పేశారు. తన లేఖను అధినేత జగన్‌కు పంపించారు. దీంతో ఇప్పటివరకు ఆ పార్టీలో రాజీనామాలు చేసిన ఎమ్మెల్సీల సంఖ్య ఐదుకు చేరింది.పల్నాడు జిల్లాలో వైసీపీకి ఊహించని షాక్ తగిలింది. పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి ఎమ్మెల్సీ మర్రి రాజశేఖర్ రాజీనామా చేశారు. ఎమ్మెల్సీ పదవికి సైతం ఆయన రాజీనామా చేయనున్నట్లు తెలుస్తోంది. కొన్నాళ్లుగా ఆయన పార్టీపై అసంతృప్తితో రగిలిపోతున్నారు. ముఖ్యంగా అధినేతతోపాటు కొందరి వ్యవహారశైలి నచ్చక రాజీనామా చేయాలనే నిర్ణయానికి వచ్చినట్టు సమాచారం.వైసీపీలో కీలక నేతల్లో మర్రి రాజశేఖర్ ఒకరు. 2004 చిలకలూరిపేట నియోజకవర్గం నుంచి ఇండిపెండెంట్ అభ్యర్థిగా గెలుపొందిన చరిత్ర ఆయనది. ఆ తర్వాత మారిన రాజకీయాల నేపథ్యంలో సీఎం రాజశేఖర్‌రెడ్డికి దగ్గరయ్యారు. ఆ తర్వాత గుంటూరు నుంచి కీలక నేతల్లో ఒకరిగా పేరు తెచ్చారు. 2009 ఎన్నికల్లో ఆయన ఓటమి పాలయ్యారు. అయినా సరే కాంగ్రెస్ పార్టీ ప్రయార్టీ ఇచ్చింది.ఆ తర్వాత జరిగిన పరిణామాలతో వైఎస్ అభిమానంతో జగన్ పార్టీలోకి వెళ్లారు. పార్టీ పెట్టిన నుంచి వైసీపీలో కంటిన్యూగా ఉన్న నేతల్లో ఆయన కూడా ఒకరు. 2014లో వైసీపీ తరపున పోటీ చేసి ఓటమి పాలయ్యారు రాజశేఖర్. 2019 ఎన్నికల సమయంలో మర్రి రాజశేఖర్‌కు ఎమ్మెల్సీ ఇచ్చి మంత్రిని చేస్తానని జగన్ హామీ ఇచ్చారు.ఈసారి విడుదల రజనీని గెలిపించాలని చిలుకలూరి పేట బహిరంగసభలో చెప్పారు. చెప్పినట్టుగా రజనీ గెలిచింది. వైసీపీ అధికారంలోకి వచ్చింది. కాకపోతే మర్రి రాజశేఖర్‌కు ఎమ్మెల్సీ ఇవ్వడానికి దాదాపు మూడేళ్లు పట్టింది. కానీ మంత్రి పదవి మాత్రం ఆయనకు అందని దాక్ష అయ్యింది.2024 చిలకలూరిపేట నుంచి పోటీ చేయాలని భావించారు మర్రి రాజశేఖర్. అయితే అక్కడి నుంచి వైసీపీ తరపున మనోహర్ నాయుడు పోటీ చేశారు. టీడీపీ అభ్యర్థి చేతిలో ఓటమి పాలయ్యారు. మొన్నటి ఎన్నికల్లో వైసీపీ ఓటమి పాలైంది.

# “ఘనంగా అంతర్జాతీయ పిచ్చుకల దినోత్సవం “

## “జీవవైవిధ్య సమతుల్యత పిచ్చుకల సంరక్షణతో సాధ్యం”







కల్లూరు,చిత్తూరు ఎక్స్ ప్రెస్,మార్చి 20: జీవవైవిధ్య సమతుల్యత పిచ్చుకల సంర క్షణతో సాధ్యమవుతుందని హెచ్ఎం శ్రీవాణి అన్నారు.పులిచెర్ల మండలం కల్లూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు” నేషనల్ గ్రీన్ కోర్ “గ్రీన్ మాస్టర్ వనపర్తి వెంకట సిద్ధులు ఆద్వర్యంలో ఎన్ జీ సీ విద్యార్థులచే “ప్రపంచ పిచ్చుకల దినోత్సవం “ అవగాహనా ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రిన్ మాస్టర్ పిచ్చుకల ప్రాముఖ్యత గురించి గేయ రూపంలో తెలియజేస్తూ....అంద మైన రూపంతో శ్రావ్యమైన స్వరంతో చిన్ని చిన్ని అడుగులతో కిచ కిచ అరుపులతో మనసును దోచే పిచ్చుకమ్మ మనల్ని వదిలి వెళ్ళి పోయింది ఆవాసం లేకనో ,ఆదరణ లేకనో గింజలు లేకనో,నేస్తాలు లేకనో కాలు ష్యం వల్లనో,రేడియేషన్ వల్లనో,ఎత్తయిన భవనాలను వదిలి ,ఇరుకైన మనుషుల మనసును వదిలి పచ్చని పైరు దగ్గరకొ , స్వచ్ఛమైన గాలి కొరకో ఎగిరిపోయింది పిచ్చుకమ్మ !అంతరించిపోతుంది పిచ్చుక మ్మ !గ్రామీణ ప్రాంతాల పొలాల్లో గింజలు , కీటకాలను తింటూ మన చుట్టూ కిచ కిచా అరుపులతో తిరుగుతూ మన నేస్తాలుగా వుంటూ మనల్ని ఆనంద పరిచే పక్షి జాతు ల్లో “పిచ్చుక జాతి “ ఒకటి .ఇవి జీవవై విధ్య సమతుల్యతకు తమవంతు దోహ దం చేస్తాయి. ప్రస్తుతం మారుతున్న సాంకే తిక అభివృద్ధిలో భాగంగా సెల్ టవర్ల నుండి వచ్చే రేడియేషన్,పెరిగినకాలుష్యం, పంట పొలాలకు విరివిగా ఉపయోగించే క్రిమిసంహారక మందులు కారణంగా అంత రించిపోయే పక్షుల జాతులలో “ పిచ్చుక జాతి” ఒకటి .పిచ్చుకలు పర్యావరణానికి మేలుచేస్తూ, జీవవైవిధ్య సమతుల్యతను కాపాడడంలో ప్రముఖపాత్ర పోషిస్తున్నా యి .కావున పిచ్చుక జాతి అంతరించి పోకుండా కాపాడడం మనందరి బాధ్యత అన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయు లు రాజేంద్ర,వేణుగోపాల్,రహమాత్ బాషా, హయత్ బాషా,రాజశేఖర్,చలపతి, రేణు కాదేవి తదితరులు పాల్గొన్నారు.

## కుప్పం ఏరియా ఆసుపత్రిలో సదరం మెగా క్యాంపులో దివ్యాంగులకు ధ్రువీకరణ పత్రాలను.... జారీ చేస్తామన్న మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరావు



కుప్పం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, మార్చి 20: ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు, గవర్నమెంట్ విప్,ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్, ఏపీఎస్ఆర్టీసీ ఉపాధ్యక్షులు పిఎస్ మునిరత్నం, సూచనల మేరకు కుప్పం ఏరియా ధ్రువీకరణ పత్రాలు జారీ చేయుటకు కుప్పం ఏరియా ఆసుపత్రిలో ఈనెల 21 మరియు 22 తేదీ శుక్రవారం మరియు శనివారం సదరం మెగా క్యాంపు నిర్వహించినారు, కావున ప్రతి ఒక్కరూ వినియోగించి వలసిందిగా కోరుచున్నాను. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు, గవర్నమెంట్ విప్,ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్,ఏపీఎస్ఆర్టీసీ ఉపాధ్యక్షులు పిఎస్ మునిరత్నం సూచనల మేరకు కుప్పం దివ్యాంగులకు ధ్రువీకరణ పత్రాలు జారీ చేయుటకు కుప్పం ఏరియా ఆసుపత్రిలో ఈనెల 21, 22 తేదీ శుక్రవారం , శనివారం సదరం మెగా క్యాంపు నిర్వహించినారు,కావున అవసరం ఉన్న ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాల్సిందిగా కోరుచున్నము ఈ కార్యక్రమంలో పాల్గొన్న కుప్పం మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరావు మున్సిపాలిటీ కౌన్సిలర్ ఫ్లోర్ లీడర్ల జిమ్ దాము, కౌన్సిలర్లు ఎం ఆర్ సురేష్ , సోమశేఖర్, మున్సిపాలిటీ సిబ్బంది పాల్గొన్నారు.

# బెజవాడలో సేవ్ బీసెంట్ రోడ్...

విజయవాడ : విజయవాడలో ప్రధాన వాణిజ్య ప్రాంతమైన బీసెంట్ రోడ్డులో అనధికారిక వ్యాపారాలు రాజకీయ నాయకులకు కాసులు పండిస్తున్నాయి. మునిసిపల్ రోడ్డును హాకర్లకు అద్దెలకిస్తూ ప్రతి నెల లక్షలు పోగేసుకుంటున్నారు. ఈ దందా శృతి మించడంతో వ్యాపారులు సేవ్ బీసెంట్ రోడ్డు కాంపెయిన్ ప్రారంభించారు.విజయవాడ బీసెంట్ రోడ్డులో వ్యాపారులు ప్రారంభించిన సేవ్ బీసెంట్ రోడ్డు ఉద్యమం చర్చనీయాంశంగా మారింది. పేదల ఉపాధి మాటున సాగుతున్న దందాను తెరపైకి తెచ్చింది. దశాబ్దాలుగా సాగుతున్న వ్యవస్థీకృత దందాను బయటపెట్టింది. సొంత భవనాల్లో పరాయి వారిలా వ్యాపారాలు చేసుకునే దుస?థితి యజమానులదైతే, పొట్ట కూటి కోసం రోడ్లపై వ్యాపారాలకు కూడా అద్దె చెల్లించాల్సిన పరిస్థితి బడుగు జీవులది.విజయవాడ వీధుల్లో వ్యాపారాలు కూడా రోజుకు లక్షలు సంపాదించి పెడతాయంటే నమ్మశక్యం కాదు. ఈ లాభాలు వ్యాపారాలు చేసే వారికి కాకుండా వారికి అండగా ఉంటామని చెప్పే నేతలకు కావడం విశేషం. ఏళ్ల తరబడి వ్యవస్థీకృతంగా సాగుతోన్న ఈ దందాలో తాజాగా రాజకీయ పోరు మొదలైంది.విజయవాడలో ప్రధాన మార్గలైన ఏలూరు రోడ్డు-బందరు రోడ్డులను కలుపుతూ ఉండే బీసెంట్ రోడ్డులో వందలాది వాణిజ్య సంస్థలు ఉంటాయి.గుండు సూది మొదలుకుని వస్త్రాలు, ఆభరణాలు ఇలా ఏమి కావాలన్నా ఈ మార్కెట్‌కు వెళితే దొరుకుతాయి. రోడ్డుకు ఇరువైపులా ఉండే దుకాణాల ముందు మరో దందా ఉంటుంది. ఈ రోడ్డులో ప్రతి దుకాణం ముందు నాలుగైదు బుట్టలు, టేబుళు ,, తోపుడు బళ్లు ఉంటాయిబీసెంట్ రోడ్డులో ఉండే రద్దీతో పాటు ఆ తాత్కలిక దుకాణాలకు కూడా దశాబ్దాల చరిత్ర ఉంది. భవనాల్లో సాగే వ్యాపారాలకు మునిసిపల్, కమర్షియల్ టాక్స్‌లు, ఎలక్ట్రికల్ బిల్లులు ఉంటే రోడ్లపై సాగే వ్యాపారాలకు ప్రజాప్రతినిధుల టాక్స్ ఉంటుంది. వ్యాపారం స్థాయిని బట్టి రోజు వారీ అద్దెను వసూలు చేస్తుంటారు. రోడ్డుకు ఇరువైపులా ఉన్న వ్యాపారాలను కొందరు కార్మిక సంఘాల నాయకులతో పాటు మాజీ ప్రజా ప్రతినిధి పంచేసుకుని.. వాటిని విభజించి తమ అనుచరులకు ప్రాంతాల వారీగా అప్పగించారు.ఇలా ఒక్కో వ్యాపారానికి రోజుకు రూ.500 నుంచి రూ.1500 వరకు అద్దె వసూలు చేస్తారు. దాదాపు కిలోమీటరు పొడవు ఉండే బీసెంట్ రోడ్డుకు ఇరువైపులా 200వందల మందికి పైగా చిరు వ్యాపారులు ఉంటారు.ఈ వీధి వ్యాపారులపై భవనాల్లో వ్యాపారాలు చేసే వారికి అక్కసుగా ఉన్నా వారి వెనుక ఉన్న నేతలకు భయపడి ఎవరు ప్రశ్నించే సాహసం కూడా చేసేవారు కాదు.బీసెంట్ రోడ్డుకు ఇరువైపులా రెండు మూడు ప్రధాన రాజకీయ పార్టీలకు చెందిన నేతలు సొమ్ము చేసుకోవడం కూటమి ప్రభుత్వంలో ఓ నాయకుడికి ఆగ్రహం కలిగించింది. తాము అధికారంలో ఉంటే ప్రతిపక్షంలో ఉన్న వారు దందా చేయడం ఏమిటని భావించడంతో తాజా రగడ మొదలైంది. ప్రజా ప్రతినిధి అండతో రోడ్డు మధ్యలో కొత్తగా తోపుడు బళ్లను ఏర్పాటు చేయించడంతో వివాదం మొదలైంది. మార్చి 12న కొత్తగా 20 తోపుడు బళ్లను రోడ్డు మధ్యలో ఏర్పాటు చేయడంతో వివాదం ముదిరింది.నిజానికి బీసెంట్ రోడ్డులో షోరూమ్‌లలో చేసే వ్యాపారాలకు, రోడ్లపై చేసే వ్యాపారాలకు సంబంధం ఉండదు. రోడ్లపై విక్రయించే వస్తువులు ప్రధానంగా పేదలు, మధ్య తరగతి వర్గాలకు అవసరమైనవి ఉంటాయి. దుస్తులు, చెప్పులు, పళ్లు, అలంకార వస్తువులు, ఫ్యాన్సీ వస్తువులు, గార్మెంట్స్ విక్రయాలు జరుగుతుంటాయి. చిరు వ్యాపారులకు ఉపాధి కావడంతో వ్యాపారులు కూడా సర్దుకుపోతూ వచ్చారు. చివరకు పరిస్థితి కాస్త ఒంటె, గుడారం తరహాలో తయారైందిఇన్నాళ్లు రెండు వరుసల వ్యాపారాలతో రోడ్డు అడుగు తీసి అడుగు వేయలేనంత రద్దీగా ఉంటే తాజాగా మూడో వరుసలో వ్యాపారాలు ప్రారంభించడంతో పరిస్థితి దారుణంగా తయారైంది. ఈ వివాదం వెనుక ప్రజా ప్రతినిధులు,మాజీ ప్రజా ప్రతినిధులు ఉండటంతో అధికారులు కూడా వేచి చూసే ధోరణి అవలంబిస్తున్నారు. మార్చి 12 నుంచి బీసెంట్ రోడ్డులో వ్యాపారాలపై పట్టు కోసం ఘర్షణలు జరుగుతున్నాయి. కొత్తగా 20 తోపుడు బళ్లను స్థానిక ప్రజా ప్రతినిధి అనుచరులు ఏర్పాటు చేయడంతో వివాదం మొదలైంది.రోడ్డు వ్యాపారాల వివాదంపై అధికారులకు పూర్తి సమాచారం ఉన్నా చోద్యం చూస్తున్నారు. ఈ రోడ్డులో అనధికారిక వసూళ్లలో విజయవాడ పోలీసులకు కూడా భాగం ఉండటంతో వివాద పరిష్కారం జోలికి పోవడం లేదనే ఆరోపణలు ఉన్నాయి. రోడ్లపై అనధికారిక వ్యాపారాలను తొలగిస్తే అందరి జేబులకు చిల్లు పడుతుందనే ఉద్దేశం నాయకులకు ఉంది. దీంతో ఎవరు వెనక్కి తగ్గడం లేదు. కొత్తగా వ్యాపారాల కోసం తీసుకొచ్చిన బళ్లపై దాడులు, ప్రతి దాడులు జరుగుతున్నాయి.బీసెంట్ రోడ్డు వివాదంపై వ్యాపారులు, భవన యజమానులు మంత్రి నారా లోకేష్‌ను ఆశ్రయించారు. అంతకు ముందు జిల్లా కలెక్టర్, పోలీస్ కమిషనర్‌కు ఫిర్యాదు చేశారు. నారా లోకేష్ వివాద పరిష్కార బాధ్యతను విజయవాడ ఎంపీకి అప్పగించారు. పగలు, రాత్రి తేడా లేకుండా రోడ్లను పూర్తిగా ఆక్రమించి ఉంచడంతో దుకాణాలకు సరుకు తెచ్చుకునే పరిస్థితి కూడా లేదని వాపోతున్నారు.వీధి వ్యాపారుల నుంచి వసూళ్లు ప్రతి నెల రూ.40.50లక్షల వరకు ఉండటంతో వాటి మీద పట్టుకోసం పార్టీల మధ్య యుద్ధం జరుగుతోంది. పేరుకు పేదల బతుకు దెరువు ఉన్నా వాటి వెనుక రాజకీయ నాయకుల వసూళ్ల దందా ఉండటంతో ప్రభుత్వ యంత్రాంగం చూసి చూడనట్టు వ్యవహరిస్తోంది. వివాదం పరిష్కారమైనా ఉన్న దాంట్లో అందరి వాటాల లెక్క తేలినా చాలని భావిస్తున్నారు. మరోవైపు ఆక్రమణలు పెరిగి పోవడంతో వ్యాపారులు సేవ్ బీసెంట్ రోడ్డు అంటూ తమ దుకాణాల ముందు ప్రచారం చేస్తున్నారు. బ్రాండ్ ఏపీ అని ప్రచారం చేస్తోన్న ప్రభుత్వం అక్రమ వసూళ్ల దందాకు ఎలా ముగింపు పలుకుతుందో చూడాలి.

## సజ్జలకు జగన్ వార్నింగ్

విజయవాడ : వైసీపీ ప్రస్తుత ఉన్న పరిస్థితికి కారణం వైయస్ జగన్ తో పాటుగా సజ్జల రామకృష్ణారెడ్డి అనేది రాజకీయ వర్గాల్లో ఉన్న అభిప్రాయం. 2019లో 151 స్థానాలతో అత్యంత ఘనవిజయం సాధించిన పార్టీ? 2024 ఎన్నికల్లో కేవలం 11 స్థానాలకు మాత్రమే పరిమితం కావడాన్ని వైసిపి కార్యకర్తలు అసలు జీర్ణించుకోవడం లేదు. అటు వైసీపీ నేతలకు కూడా ఈ ఓటమి ఇంకా మింగుడు పడటం లేదని చెప్పాలి. 2010 నుంచి కష్టపడి 2019లో పార్టీని అధికారంలోకి తీసుకువచ్చిన వైయస్ జగన్? అధికారంలోకి వచ్చిన తర్వాత తీసుకున్న నిర్ణయాలు, మాట్లాడిన మాటలు వైసీపీని బాగా ఇబ్బంది పెట్టాయి.దానికి తోడు పార్టీ నేతలు కూడా ఇష్టం వచ్చినట్టు మాట్లాడటం? పార్టీని మరింత ఇబ్బందులకు గురిచేసిందని చెప్పాలి. ఇంకా పార్టీ నేతలను జగన్ కు దూరం చేయడం కూడా వైసిపి పతనానికి కారణమనే అభిప్రాయాలు చాలామంది నుంచి వినిపించాయి. ముఖ్యంగా వైసీపీ కీలక నేత సజ్జల రామకృష్ణారెడ్డి? వైయస్ జగన్ కు పార్టీ కార్యకర్తలకు మధ్య వారధిగా వ్యవహరిస్తూ? జగన్ ను కార్యకర్తలకు, పార్టీ నాయకులకు దూరం చేశారనే అభిప్రాయాలు అప్పట్లో చాలా వరకు వైసిపి నేతల నుంచే వినిపించాయి.ఎమ్మెల్యేలు, మంత్రులు, ఎంపీలు ఏం చేయాలన్నా సరే సజ్జల రామకృష్ణారెడ్డి అనుమతి ఉండాల్సిన పరిస్థితి తీసుకొచ్చారు అప్పట్లో. ఇక వైసిపి సోషల్ మీడియా కూడా విజయసాయిరెడ్డి నుంచి సజ్జల రామకృష్ణారెడ్డి లాక్కున్నారు. వైసీపీలో రామకృష్ణారెడ్డి ఆయన కుమారుడు భార్గవ్ రెడ్డి పెత్తనమే ఎక్కువగా కనపడింది. దీనితో విజయసాయిరెడ్డి విసిగిపోయి జగన్ కు దూరమయ్యారు. సాయిరెడ్డి రాజకీయాల నుంచి తప్పుకోవడానికి ప్రధాన కారణం అదే. ఈ విషయాన్ని స్వయంగా విజయ సాయి రెడ్డి వెల్లడించారు.అయితే ఇప్పుడు సజ్జల రామకృష్ణారెడ్డి విషయంలో వైయస్ జగన్ జాగ్రత్త పడుతున్నట్లు సమాచారం. పార్టీ కార్యక్రమాలకు రామకృష్ణారెడ్డిని దూరంగా ఉంచాలని జగన్ భావిస్తున్నారట. పార్టీ నేతలతో కూడా ఎటువంటి సమావేశాలు నిర్వహించొద్దని? పార్టీ నేతలతో కూడా టచ్ లో ఉండవద్దని సజ్జల రామకృష్ణారెడ్డికి? జగన్ స్పష్టంగా చెప్పినట్లు సమాచారం. గతంలో ఆయన సాక్షిలో కీలకపాత్ర పోషించారు. ఇప్పుడు కూడా సాక్షికి పరిమితం కావాలని జగన్ చెప్పినట్లు సమాచారం. సాక్షిలో ఎడిటర్ గా సజ్జల వైసీపీ అనుకూలంగా ఎన్నో కథనాలు రాసేవారు.పార్టీ ప్రజల్లోకి వెళ్ళడానికి ఇది బాగా ఉపయోగపడేది. ఇప్పుడు దానికి మాత్రమే ఆయన పరిమితం కావాలని? కొన్నాళ్లపాటు పార్టీ వ్యవహారాలకు దూరంగా ఉంటే మంచిది అని జగన్ సున్నితంగా హెచ్చరించినట్లు సమాచారం. అలాగే తాడేపల్లి నివాసంలో కూడా సజ్జల రామకృష్ణారెడ్డి ఉండకూడదు అని జగన్ చెప్పినట్లు వార్తలు వస్తున్నాయి. విజయసాయిరెడ్డి వ్యవహారంతో కంగుతిన్న వైయస్ జగన్? మరిన్ని ఇబ్బందులు రాకుండా ఉండేందుకు రామకృష్ణారెడ్డిని దూరంగా పెడుతున్నట్లు సమాచారం.

## ఆమత్యా... ఇంకా టైముందే...

ఏలూరు : ఎమ్మెల్సీ నాగబాబు. సైలెంట్‌గా రాజకీయాల్లోకి వచ్చారు. తమ్ముడికి అండగా నిలిచారు. తెర వెనుక కష్టపడ్డారు. జనసైన్యాన్ని నడిపించారు. ఇన్నాళ్లూ పార్టీకే పరిమితం అయ్యారు. ఇప్పుడు ఎమ్మెల్సీగా పొలిటికల్ స్క్రీన్ మీద మెగా రోల్‌కు రెడీ అయ్యారు. ఇటు పార్టీ, అటు ప్రభుత్వం.. జన సైనికులకు డబుల్ ధమాకా.నాగబాబును ఎమ్మెల్సీని చేసిందే మంత్రి పదవి ఇవ్వడానికి అని అంటున్నారు. ఆయనకు ఇచ్చే కేబినెట్ బెర్త్ ఇదే అంటూ రకరకాల ప్రచారమూ జరుగుతోంది. అదిగో ఉగాదికే కేబినెట్ విస్తరణ.. లేదులేదు జూన్లో తొలకరి తర్వాత అంటూ మరో వాదన. ఇలా రకరకాల డేట్స్ వినిపిస్తున్నాయి. అన్నయ్య తనకు మొదటినుంచి బలమైన అండాదండాగా ఉన్నారని.. ఆయనకు సముచిత న్యాయం చేయడం ధర్మమని పవన్ కల్యాణ్ బహిరంగంగానే చెప్పారు. అందుకే, ఎమ్మెల్సీతో పాటు మంత్రి పోస్ట్ కూడా పక్కా అంటున్నారు.ఇక్కడే కాస్త ట్విస్ట్ ఇస్తూ సోషల్ మీడియాలో మరో రకమైన ప్రచారం కూడా జరుగుతోంది. నాగబాబుకు కాస్త నోరు ఎక్కువ. దురుసుతనమూ ఎక్కువే. ఉన్నది ఉన్నట్టు మాట్లాడే నైజం. పోస్టులతో ప్రత్యర్థులను గిల్లడంలో ఎక్స్‌పర్ట్. లౌక్యం కంటే ముక్కుసూటితనం మెండు. ఇలా నవరసభరితంగా ఉండే నాగబాబు.. ఇప్పుడు ఎమ్మెల్సీగా ఎలా ఉండబోతున్నారనేదే ఇంట్రెస్టింగ్ పాయింట్. ఒకవేళ మంత్రి కూడా అయితే.. అప్పుడుంటుంది అసలు మజానాగబాబుకు ఉన్న ఈ ప్రత్యేక నేచరే ఆయనకు ప్లస్ అండ్ మైనస్. ఇటీవల పిఠాపురంలో జరిగిన జనసేన జయకేతనం సభలో నాగబాబు మాట్లాడిన తీరుపై మిక్స్‌డ్ టాక్ వచ్చింది. పవన్ గెలుపునకు రెండు ఫ్యాక్టర్స్ మాత్రమే కారణమంటూ.. మిగతా లీడర్ల స్థాయి తగ్గించినట్టు మాట్లాడారనే విమర్శ వచ్చింది. మెయిన్‌గా వర్మ టార్గెట్‌గానే నాగబాబు అలా అన్నారని టీడీపీ వర్గాల్లో అసంతృప్తి ఉందట. పిఠాపురంలో జనసేనాని గెలుపులో టీడీపీ, వర్మ పాత్రను తక్కువ చేసి మాట్లాడటం ఏంటని? నాగబాబు అలా మాట్లాడటం తగదనే చర్చ నడిచింది. ఎమ్మెల్సీ కాగానే ఆయన ఇలా అంటే.. ఇక మంత్రి అయితే.. నాగబాబు జోరు ఇంకెలా ఉంటుందోననే ఆలోచనలో టీడీపీ ఉందని తెలుస్తోంది. ఆ పాయింట్ బేస్ చేసుకుని.. నాగబాబుకు మంత్రి పదవి ఇవ్వరంటూ ఓ వర్గం సోషల్ మీడియాలో నెగటివ్ పబ్లిసిటీ కూడా చేస్తోంది. ఈ ప్రచారం రెండు పార్టీలకూ కాస్త ఇబ్బందిగా మారింది.పవన్ కల్యాణ్ అంత కాకున్నా.. నాగబాబు కూడా ఫైర్ బ్రాండ్. మెగా బ్రదర్ కూడా ఇకముందు ఫుల్ యాక్టివ్ అయితే.. ఇక జనసేన దూకుడుకు పగ్గాలుండకపోవచ్చు. పార్టీలో, పబ్లిక్ లో మరింత జోష్ రావొచ్చు.

## విశాఖ స్టేడియంపై... పొలిటికల్ గేమ్

విశాఖపట్టణం : విశాఖ క్రికెట్ స్టేడియం పేరు మార్పుపై వైఎస్సార్‌సీపీ నేతలు నానా రచ్చ చేస్తున్నారు. అటు, టీడీపీ సైతం స్ట్రాంగ్ కౌంటర్ ఇస్తుండటంతో రచ్చ రంజుగా మారింది.విశాఖ ఇంటర్నేషనల్ క్రికెట్ స్టేడియంపై ఏపీలో పొలిటికల్ గేమ్ నడుస్తోంది. స్టేడియంకు వైఎస్సార్ పేరు తీసేయడమే లేటెస్ట్ వివాదానికి కారణం. మా నాయకుడి పేరు తొలగిస్తారంటూ వైసీపీ నేతలు తప్పుబడుతున్నారు. మేటర్ విశాఖ స్టేడియం గురించి కాబట్టి మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్ రెడ్డి ఈ గొడవను లీడ్ చేస్తున్నారు. మీడియా ముందు గొంతు చించుకోవడంతో పాటు.. పార్టీ శ్రేణులతో కలిసి ప్రత్యక్ష ఆందోళనలకు రెడీ అవుతున్నారు.విశాఖ స్టేడియంకు వైఎస్సార్ పేరు తీసిపడేయడంపై సోషల్ మీడియాలో ఇరు వర్గాలు బౌన్సర్లు, సిక్సర్లతో పొలిటికల్ గేమ్ ఆడుతున్నారు. పేరు మార్చితే.. ఆ నొప్పి ఎలా ఉంటుందో ఇప్పుడు తెలిసొస్తుందా అంటూ వైసీపీని కవ్విస్తున్నారు టీడీపీ, జనసేన వారియర్స్. గతంలో ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీలో ఎన్టీఆర్ పేరు తీసేసి.. వైఎస్సార్ అని పెట్టడాన్ని గుర్తు చేసి కామెంట్లతో కుమ్మేస్తున్నారు.1986లో హెల్త్ యూనివర్సిటీని స్థాపించిందే అప్పటి సీఎం నందమూరి తారకరామారావు. అందుకే, ఆయన పేరు మీద ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ అని పెట్టడంలో లాజిక్ ఉంది. అలాంటి ఎన్టీఆర్ పేరును తీసేసి.. గత సీఎం జగన్ తన తండ్రి పేరుతో వైఎస్సార్ హెల్త్ యూనివర్సిటీగా పేరు మార్చిన మేటర్ ను ఇప్పుడు మళ్లీ తెరమీదకు తెస్తున్నారు. ఆనాడు ఆయన చేసింది తప్పు కానప్పుడు.. ఇప్పుడు విశాఖ క్రికెట్ స్టేడియంకు వైఎస్సార్ పేరు తీసేయండం కూడా తప్పు కాదని వాదిస్తున్నారు. వైజాగ్ స్టేడియం వైఎస్సార్ ఏమైనా కట్టించాడా? ఆయన పేరు ఎందుకు పెట్టారంటూ గట్టి ఫైటే నడుస్తోంది సోషల్ మీడియాలో. అది ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ కు సంబంధించిన స్టేడియం కాబట్టి ౦అం పేరు మీదుగా ఉండటమే కరెక్ట్ అంటూ వైసీపీకి స్ట్రాంగ్ కౌంటర్లు పడుతున్నాయి.పేరులో ఏముందిలే అని పంతానికి పోకుండా.. పవర్ లేనప్పుడు సైలెంట్‌గా పడుండాలి కానీ.. కాదూ కూడదు.. వైఎస్సార్ పేరు తీయొద్దు.. రోడ్ల మీదకు వస్తాం.. రచ్చ చేస్తాం.. అంటే కుదరదు. ఇక్కడుంది కూటమి ప్రభుత్వం. తాట తీస్తారు జాగ్రత్త.. అంటూ తెలుగు తమ్ముళ్లు, జన సైనికులు జగన్ అభిమానులను ఓ ఆటాడుకుంటున్నారు. దమ్ముంటే విశాఖ స్టేడియంకు రండి.. అసలైన ఆడుదాం ఆంధ్రా అంటే ఏంటో చూపిస్తాం అంటూ సవాళ్లు విసురుతున్నారు.

OWNER AND PUBLISHED BY DAMA VIJAYAKUMAR, PRINTED AT VIJAY PUBLISHERS AND PRINTERS
D.No. 1-176, ANJUR Village & Post, K.V.B.PURAM Mandal, PIN:517643, Thirupati District A.P. Mobile: 9440352036